

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి.పాటిల్

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 27, నవంబర్ 2025 | 16 పేజీలు




## తొలి దఫా నామినేషన్లకు..

# రంగం సిద్ధం

2వ పేజీలో...

**నామినేషన్లకు గడువు మూడు రోజులే**

**జిల్లాలో3 విడతల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్..**

**కౌంటింగ్ ఒకే రోజు ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్**

**1077 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**అమలులోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**ఖమ్మం జిల్లాలో 566 పంచాయతీలో ఎన్నికలు:**

ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించినందుకు ఏర్పాట్లు చేశారు. పెనుమల్లి మండలంలో ఒకటి, ఏన్కూరు మండలంలో నాలుగు గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగడం లేదు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.రాష్ట్ర

**ఖమ్మం, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను రంగంలోకి దింపేందుకు సిద్ధమవుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

ఖమ్మం జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది.మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుంది, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిశీలించ నున్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుంది.

**వడ్డీ మాఫియా గుప్పిట్లో గరీబోళ్ళు..**

**అవసరానికి ఆదుకుంటారు, ఆ తర్వాత పీడిస్తారు..**

**అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పేద కుటుంబాలు**

## వామ్మో.. వారాలోళ్లు!



**జూలూరుపాడు, ప్రభాతవార్త :** దేశం అభివృద్ధి చెందుతున్నట్లు చెప్పుకుం టున్నా... ఎక్కడ చూసినా పేదరికమే కనిపిస్తుంది.. మారుమూల పల్లెలు, తండాల్లో, గూడేల్లో నిరుపేద కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కడు పేదరికాన్ని అనుభవిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. చేతి వృత్తులతో పాటు, వ్యవసాయ కూలీలుగా ఎన్నో పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఇప్పటికీ జీవన పోరాటాన్ని చేస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ కూలీ పనికి పోతేనే ఆకలి తీరే పరిస్థితి చాలా కుటుంబాలకు ఉంది. కుటుంబంలో ఏ కొద్దిపాటి కష్టం వచ్చినా చేతిలో చిల్లి గవ్వ ఉండదు. చిన్నపాటి కడుపునొప్పి, కాలు నొప్పి వచ్చినా పెద్ద ఆసుపత్రికి వెళ్లాలంటే పైసలు కోసం అప్పులు చేయాల్సిందే.

16 లో..



2వ పేజీలో...

## బీజాపూర్ భారీ సరెండర్

**ఎస్పీ సమక్షంలో 41 లొంగుబాటు**

**వీరిపై 1.19 కోట్ల రివార్డు**

చర్ల,నవంబర్ 26, (ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమాని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.మావోయిస్టు అగ్రనేతలు నంబాల కేశవరావు హిడ్మా మరి కొందరు కేంద్రకమిటి సభ్యుల మరణం అదే క్రమంలో మరికొందరి అగ్రనేతల లొంగుబాట్లతో నిస్తేజంలో ఉన్న దళ సభ్యులు ఏరియా కమిటి సభ్యులు లొంగుబాటుకు సిద్ధం అయ్యారు.ఈ క్రమంలో బీజాపూర్ జిల్లా ఎస్పి ఎదుట 41 మంది మావోయిస్టులు లొంహిపొయారు.లొంగిపోయిన వారిపై 1.19కోట్ల రివార్డ్ ఉన్నట్లు వెల్లడించారు.చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సల్ నిర్మూలన మరియు పునరావాస విధానం పథకంపై సానుకూల ఫలితాలు వస్తున్నాయని మరోసారి స్పష్టంగా కనిపించాయని ఎస్పీ అన్నారు. లొంగిపోయిన వారిలో 12 మంది మహిళలు ఉన్నారని బెటాలియన్ నంబర్ 1 వివిధ ఏరియా కమిటీల సభ్యులు ప్లాటూన్ కంపెనీ మిలీషియా కమిటి సభ్యులు ఉన్నారు.పోలీసుల వివరాల ప్రకారం సౌత్ సబ్ జోనల్ బ్యూరో నుండి 39 మందిమావోయిస్టులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటి ధమ్తారి గరియాబంద్

## నేటి నుంచి తొలి దఫా నామినేషన్లకు రంగం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ చేపట్టనున్నారు.

**ఎవరికి ఎన్ని సీట్లు :**

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కంటే ఓసీ జనరల్ సీట్లు ఎక్కువగా ఉండటం విశేషం. మొత్తం ఓటర్లు 7 లక్షల 95 వేల 138 మంది ఓటర్లు ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని, 4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంచారు. విధి నిర్వహణలో అధికార యంత్రాంగం సిద్ధం :పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారుల ను నియమించారు., 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి :**

సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశారు, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ ఏర్పాటు చేశారు.

**ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలు:**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి

**మొదటి ఫేజ్‌లో జిల్లాలో నాలుగు మండలాల్లోని గ్రామపంచాయితీలకు ఎన్నికలు**

**నామినేషన్ల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు**

**ఓటర్లు ప్రశాంతంగా ఓటు హుక్కు వినియోగించునేలా ఎన్నికలు నిర్వహిస్తాం**

**ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ రాహుల్‌శర్మ**



జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, నవంబరు 26ః

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రశాంతంగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన కలెక్టర్ రాహుల్‌శర్మ మొదటి దశ గ్రామపంచాయితీ ఎన్నికల్లో జిల్లాలోని గణపురం, రేగొండ, మొగుళ్లపల్లి, గోరికొత్తపల్లి మండలాల పరిధిలోని 82 గ్రామపంచాయితీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిదశ ఎన్నికలు జరిగే గ్రామపంచాయితీలకు నేటి నుంచి ఈనెల 29వ తేది వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 3వ తేది వరకు నామినేషన్ల విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉందన్నారు. అదే రోజున పోటిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 11వ తేదిన ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 11వ తేదిన మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపుచేపట్టేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని 248 గ్రామ పంచాయితీల్లో 2,102 వార్డులు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3,02,147 మంది ఓటర్లు ఉండగా వీరిలో 1,47,388 మంది పురుషులు, 1,54,744 మంది మహిళలు, 15 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘణకు గురికాకుండా పర్యవేక్షించేందుకు ఫ్లాయిండ్‌స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, మోడల్ కండెక్ట్ టీంలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ల నుంచి ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు ఎన్నికల నియామవళి పకడ్భందీగా అమలు చేసేందుకు సర్వం సిద్దం చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా మౌళికవసతులు కల్పించినట్లు చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘణన ఫిర్యాధులు చేసేందుకు కలెక్టరేట్‌లో 24 గంటలు పనిచేసేలా 9030632608 నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్‌శాఖ సిద్దంగా ఉందన్నారు. జిల్లాలో 303 పోలింగ్‌బూత్‌లను సమస్యాత్మకంగా గుర్తించామన్నారు. 12 మండలాల్లో ఎన్నికలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రశాంతతను దెబ్బతీసేందుకు ఎవరు ప్రయత్నించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిబద్ధత కలిగిన వ్యక్తులను సర్పంచులుగా గెలిపించుకోవాలని సూచించారు. అభివృద్దే ధ్యేయంగా ఎన్నికలు జరుగాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలోని రౌడిషీటర్లను ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని మిగిలిన వారిని త్వరలోనే బైండోవర్ చేస్తామన్నారు. ప్రెస్‌మీట్ అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ సిటీ నవంబర్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్షి ్మ, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన లతో కలసి ఆర్డీఓ లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైనందున జిల్లాలోని 11 మండలాల్లోని 317 గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, 2754 వార్డు సభ్యుల ఎన్నికలకు 3 విడతల్లో ఈ నెల 27, 30 డిసెంబర్ 3 తేదీల్లో నామినేషన్ స్వీకరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా పకడ్బంధీగా జరిగేలా చూడాలన్నారు.

## బీజాపూర్ భారీ సరెండర్

**(మొదటి పేజీ తరువాయి..)**

నౌవాపాడ డివిజన్ సభ్యులు ఉన్నారు. పునరావాసం భద్రత మరియు సంభాషణ ఆధారిత విధానం నియ్యద్ నెల్లా నార్ పథకం కార్యకర్తలను లొంగిపోవడానికి మూలకారణం అని జనవరి 2025 నుండి రాష్ట్రంలో నక్సలైట్ సంఘటనలలో పాల్గొన్న 528 మంది మావోయిస్టులను అరెస్టు చేయగా 560 మంది లొంగిపోయారు. ఇదే సమయంలో వివిధ ఎన్‌కౌంటర్లలో 144 మంది మావోయిస్టులు మరణించారు. జనవరి 2024 నుండి ఇప్పటి వరకు 790 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసారని 1,031 మందిని అరెస్టు చేసామని 202 మంది ఎన్‌కౌంటర్లలో మరణించినట్లు వెల్లడించారు. లొంగిపొయిన ఒక్కొక్కరికి 50 వేల రూపాయల తక్షణ సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పిఎఫ్ ఉన్నతాధికారులు ఇతర పొలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుక్మా లో నక్సల్స్ డంప్ లభ్యం

చర్ల, నవంబర్ 26, (ప్రభాతవార్త)



చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పాలగూడ క్యాంపు సమీపంలో ని అటవి ప్రాంతంలో మావోయిస్టులు భద్ర పరిచిన భారీ మొత్తంలో ఉన్న ఆయుధాలను ఇతర మందుగుండి సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సెర్చ్ ఆపరేషన్ కు వచ్చే భద్రతా బలగాలను లక్షంగా చేసుకొని అటవి ప్రాంతంలోని కొండపై వీటిని భద్రపరిచారని విశ్వసనీయ సమాచారం మేరకు సిఆర్పీఎఫ్ 150 బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అజయ్ కుమార్ నేతృత్వంలో క్యాట్ కోయ్ 150బిఎన్ బెటాలియన్ సభ్యులు సంయుక్తంగా ఆపరేషన్ లో పాల్గొన్నారు. భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్న వాటిలో సింగిల్ షాట్ రైఫిల్ ( ఓవర్ ముజిల్ లోడింగ్)35 జెలిటన్ స్టిక్స్ 7బిజిఎల్ హెడ్స్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు నాన్ ఎలక్ట్రికల్ డిటోనేటర్లు నల్సల్స్ సామాగ్రి సాహిత్యం పుస్తకం నలభై మీటర్ల ప్లెక్సిబుల్ వైర్ ఇతర సామాగ్రి ఉన్నాయి.

## పకడ్బంధీగా ఎన్నికల విధులు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎన్నికల నిర్వహణలో ప్రతీఒక్క అధికారి పాత్ర కీలకమైనదని, విధులు నిర్వహించే అధికారులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకి సంబందించి ఎంపీడీఓలు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యతలు, నియమ నిబంధనలపైన శిక్షణ కార్యక్రమన్ని బుధవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీఅంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సి న చర్యలు, నిర్వర్తించాల్సి న బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్‌లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు. జిల్లాలో మూడు విడతల్లో జరిగే పంచాయతీ ఎన్నికల విధులను ప్రతీఒక్కరు సజావుగా నిర్వహించాలన్నారు. మొదటి విడతలో చిల్పూర్, ఘనపూర్, రఘునాథపల్లి, జాఫర్‌ఘడ్, లింగాలఘనపూర్ 5మండలాలో రేపటి నుండి జరిగే నామినేషన్ ప్రక్రియ జాగ్రత్త గా జరగాలన్నారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, ఉప సంహారణకి సంబందించిన ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలన్నారు. జడ్పీ సీఈఓ మాధురిషా, డిఆర్డీఓ వసంత, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# విజ్ఞాన యాత్రలో 4వ రోజు వ్యవసాయ విద్యార్థులు

**అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

విజ్ఞాన యాత్రలో భాగంగా 4వ రోజు అశ్వారావుపేట వ్యవసాయ



విద్యార్థులు కొ్డెకెనాల్‌లో పర్యటించి అక్కడ ఉద్యాన పరిశోధన స్తానంను సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సి రవీంద్రన్ మాట్లాడుతూ సమగ్ర ఉద్యాన అభివృద్ధి ద్వారా జాతీయ ఆర్థిక అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. 1961లో ఆపిల్ పరిశోధనగా ఉండగా 1971లో ఉద్యాన పరిశోధన స్థానంగా పేర్కొన్నారని తెలిపారు. హెచ్‌ఆర్‌ఎస్ చరిత్ర అక్కడ జరిగే పరిశోధనల గురించి వివరించారు. పరిశోధనలతో పాటు ఉద్యాన పండ్లతోటల్లో చేసే యాజమాన్య పద్ధతులు, నర్సరీల పెంపకంపై శిక్షణ, ఇతర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో 102 మంది థర్!!ఇయర్ విద్యార్థులతో పాటు నలుగురు టూర్ లీడర్స్ పాల్గొన్నారు.

# పెట్టుబడి దారులకు అనుకూలంగా చట్టాలు

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

పెట్టుబడి దారుల ప్రయోజనాలు, వారి అధిక లాభాలు కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు కే పులయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు



పిట్టల అర్జున్ అన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో వ్యవసాయకరంగంలో ప్రభుత్వ నియంత్రణ ఉండకూడదని స్వదేశీ విదేశీ బహుళ జాతి కంపెనీలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని అందుకు ఆటంకంగా ఉన్న చట్టాలను పూర్తిగా సవరించాలని ఒత్తిడి మేరకే నేడు కార్మిక చట్టాలను వ్యవసాయ చట్టాలను మోడీ ప్రభుత్వం మార్చి వేస్తుందని అన్నారు. ఇప్పుడు సులభతర వ్యాపారం పేరుతో లేబర్ సంస్కరణలతో దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాన్ని బలహీనపరచడానికి దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయడానికి బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె నరసింహారావు, ప్రసాద్, కృష్ణవేణి, సుభాని, రత్నకుమారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌కెఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తాసిల్దార్‌కి 20 డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియంతృత్వ, ప్రజా వ్యతిరేక పాలన చేస్తూ రైతు, కార్మిక ప్రజలను నానా ఇబ్బందులకు గురు చేస్తుందని, బిజెపి తమ వైఖరిని మార్చుకోకపోతే వారి అధికారానికి చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏన్కూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ.

**కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ అధికారి.**

**ఏన్కూ రు,నవంబర్ 26, ప్రభాత వార్త :**

మండల కేంద్రమైన ఏనుకూరులోని పోలీస్ స్టేషన్ ను కల్లూరు ఏసీపీ వసుం ధర యాదవ్ ఐపీఎస్ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి..పోలీస్ స్టేషన్ పరిస రాలను పరిశీలించారు.రిసెప్షన్ సెంటర్..కంప్యూటర్ సిబ్బంది పనితీరు..రికా ర్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులు..కేసు డైరీలను రిజిస్టర్ లను పరిశీలించి..రికార్డులు అన్ని సక్రమముగా నిర్వహిస్తున్నారా లే దా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్ సిబ్బంది




యొక్క పనితీరును తెలుసుకున్నా రు.స్టేషన్ లోపల లాకప్ గదిని..రికార్డుల భద్రపరిచిన విధానాన్ని కూడా ఆమె పరిశీలించారు.పెండింగ్ లో ఉన్న ఎఫ్ఐఆర్ లను పరిశీలించి..చురుకైన పో లీ స్ వ్యవస్థ పై దృష్టి పెట్టాలని సిబ్బందికి ఆమె సూచించారు.సమర్థవంతమై న క్షేత్ర పర్యవేక్షణ కోసం కానిస్టేబుల్ లను గ్రామ విలేజ్ పోలీస్ కానిస్టేబుళ్లను గ్రామ పోలీసు అధికారులుగా విపిఓలుగా నియమించాలని ఆమె ఎస్ఐ సం ధ్యను ఆదేశించారు.స్థానిక నిఘాను బలోపేతం చేయడానికి సీసీటీవీ కెమెరా ల ఏర్పాటుపై సమాజంలో అవగాహన ప్రచారాన్ని ప్రారంభించాలని సిబ్బంది కి ఆమె ఆదేశించారు.స్వాధీనం చేసుకున్న వాహనాలను ధృవీకరించి సీసీ ఎ న్ టి ఎస్ 2.0,ఇసమ్మన్ లు మరియు టీఎస్ సిఓపిలను కఠినంగా ఉపయో గించాలని సిబ్బందిని ఆమె ఆదేశించారు.వివిధ కేసుల విషయంలో పట్టుబడి స్టేషన్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను ఆమె తనిఖీ చేశారు.సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా చోరీకి గురైన మొబైల్స్ ఫోన్లను త్వరగా రికవరీ చేయాలని ఆ మె కోరారు.రౌడీ షీటర్లు..హిస్టరీ షీటర్ల పై నిఘా ఉంచాలని..సిబ్బందికి ఆమె సూచించారు.స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులకు క్యూఆర్ కోడ్ కనపడే వి ధంగా ఉంచాలని ఆమె సూచించారు.మండలంలో క్రైమ్ రేటు ఎలా ఉందని ఎస్ఐ నారబోయిన సంధ్యను ఆమె అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో ప్ర శాంత వాతావరణం నెలకొనడానికి యువకులకు అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలని వసుంధర యాదవ్ ఐపీఎస్ అధికారి సూచించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంపై నిఘా ఉంచాలని ఆమె ఆదేశించారు.చట్టం దృష్టిలో అందరూ సమానులేనని..రాత్రి పూట గ్రామాలలో పెట్రోలింగ్ ను విస్తృతం చేయాలని ఆమె సూచించారు.పో లీస్ స్టేషన్ సిబ్బందితో మమేకమై ఫిర్యాదు దారుల పట్ల జవాబు దారీతనం వహించాలని..వారి సమస్యలపై సానుకూలముగా సిబ్బంది స్పందించి చట్ట పరిధిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు.రో డ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆమె సూచించారు. బైక్ పై వెళ్లేటప్పుడు ద్విచక్ర వాహ నదారులు హెల్మెట్ తప్పక ధరించేలా చూ డాలని సిబ్బందితో ఆమె అన్నారు.ఆమె వెంట పెనుబల్లి సిఐ ముత్తి లింగం, ఎస్ఐ సంధ్య,సిబ్బంది ఉన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన అజ్మీర వీరన్న మాజీ సర్పంచులు.

**కారేపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అప్పాయిగూడెం పంచాయతీ బిక్య తండ గ్రామానికి చెందిన ధారావత్ లక్ష్మ బుచ్చి ల కుమార్తె ఆశసురేష్ కుమార్ ల వివాహ వేడుకకు బుధవారం మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అనుచరుడు , గిరిజన నేత అజ్మీర వీరన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మాలోత్ రాంజీ, బానోత్ పద్మమోహన్, అజ్మీర అరుణ, గ్రామస్తులు భూక్యా లక్ష్ మణ్ నాయక్, వాంకుడోత్ రమేష్, వాంకుడోత్ నందియా నాయక్, భూక్యా ప్రసాద్, వాంకుడోత్ లక్ష్ మణ్ గూగులోత్ రమేష్, బాదావత్ దేవిలాల్ , లచ్చు నాయక్ , భూక్య రాంకీ తదితరులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

# చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి 6 నెలల శిక్ష..

**మణుగూరు,ప్రభాతవార్త, నవంబర్ 26:**

అప్పుగా తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించేందుకు గాను ఇచ్చిన చెక్కు బౌన్స్ అయినా కేసులో మణుగూరు ప్రథమ శ్రేణి కోర్టు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి ముద్దాయి గారపాటి సత్యనారాయణకు 6 నెలల జైలు శిక్షతో పాటు ఫిర్యాదుదారునికి రూ.2.5 లక్షలు పరిహారంగా చెల్లించాలని బుధవారం తీర్పునిచ్చారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. మణుగూరు మండలం సమితి సింగారం గ్రామానికి చెందిన మేకల రాజయ్య వద్ద సత్యనారాయణ 2018 అక్టోబర్ 21న రూ.2.50 లక్షలు అప్పుగా తీసుకున్నారు. రుణం తిరిగి చెల్లించేందుకు అదే మొత్తానికి సంబంధించిన చెక్కును ఇచ్చారు. అయితే రాజయ్య ఆ చెక్కును బ్యాంకులో జమచేయగా సరిపడా నగదు లేకపోవడంతో చెక్కు బౌన్స్ అయ్యింది. దీంతో రాజయ్య న్యాయవాది ద్వారా నోటీసు పంపినా ఎటువంటి స్పందన లేకపోవడంతో కోర్టు ఆశ్రయించారు. వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు, ముద్దాయి తప్పు నిరూపితమైందని తేల్చి పైశిక్షను విధించింది. ఫిర్యాదుదారుడు రాజయ్య తరఫున న్యాయవాది కె నగేష్ కుమార్ వాదనలు వినిపించారు.

# ఆధునిక వ్యవసాయంలో డ్రిల్ యంత్రం వలన పని సులభం

**సకాలంలో మొక్కలకు అవసరమైన పోషకాలు రైతుకు సమయం, శ్రమ రెండు తగ్గుతాయి**

**క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమంలో కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొండాయిగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలో రైతు బత్తుల కృష్ణయ్య మొక్కజొన్న విత్తనాలను సీడ్ కమ్ ఫెర్టిలైజర్ డ్రిల్ యంత్ర సహాయంతో నాటుతున్న విధానాన్ని మండల వ్యవసా య శాఖ అధికారి బి.తారా దేవి బుధవా రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సంద ర్భంగా రైతులకు పలు సూచనలు చేశారుసీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ అనేది విత్తనాల ను,ఎరువులను ఒకేసారి వేయడానికి ఉ పయోగించే ఒక సమర్థవంతమైన వ్యవ సాయ యంత్రం.దీని వలన సమయం, శ్రమ ఆదా అవుతాయి.విత్తనాలు సరైన లోతులో,సరైన ఖాళీతో నాటుకోవచ్చు, విత్తనాల మధ్య సమాన దూరం ఉం టుంది.మొక్కలకు అవసరమైన పోషకా లు సకాలంలో అందుతాయని తెలిపారు ముఖ్య ఉపయోగాలు:1.ఏకకాలంలో విత్తనం,ఎరువుల వేయడం: ఈ యంత్రం ఒకేసారి విత్తనాలు,ఎరువు లు రెండింటినీ వేయగలదు.ఇది పనిని వేగవంతం చేస్తుంది. 2.సమయం,శ్రమ ఆదా: రైతులు విత్తనాలు ఎరువులు వేయడానికి వెచ్చించే సమయం,శ్రమ రెండూ గణనీయంగా తగ్గుతాయి. 3.ఖచ్చితమైన విత్తనం:విత్తనాలు సరైన లోతులో,సరైన విత్తన రేటుతో నాటబడతాయి,దీని వల్ల మొక్క లు బాగా పెరుగుతాయి. 4.సమాన దూరం:విత్తనాలు వరుసలలో సమాన దూరంలో నాటబడతాయి,ఇది మొక్కలు సరిగా పెరగడానికి సహాయపడుతుంది .మొక్కలకు అవసరమైన 5 పోషకాలు: ఎరువులు విత్తనాల దగ్గరగా వేయడం వలన మొక్కలకు అవసరమైన పోషకాలు సకాలంలో అందుతాయి. 6.పని సులభతరం : ఆధునిక వ్యవసాయంలో ఈ యంత్రం వల్ల రైతుల పని చాలా సులభతరం అవుతుందని ఏవో బి.తారా దేవి వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులుబత్తుల కృష్ణయ్య,గడిపర్తి సైదులు తదితరులు పాల్గొన్నారు.






# నిరుద్యోగులకు శుభవార్త

**ఉచిత శిక్షణ... అనంతరం ఉపాధి**

**ఐటిడిఏ పిఓ బి.రాహుల్**

భద్రాచలం ప్రభాతవార్త : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతి యువకులకు కిమ్స్ ఫౌండేషన్, హైదరాబాద్ ద్వారా హాస్పిటల్ బిల్లింగ్లో ఉచిత శిక్షణ కల్పించబడునని, శిక్షణ విజయవంతంగా పూర్తయిన తర్వాత ఆరోగ్య సంరక్షణ (ప్రయివేట్ రంగంలో వారికి ఉపాధి కల్పించనున్నట్లు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో మహిళలకు (మాత్రమే) ఉచిత వసతి మరియు భోజనం సదుపాయ కల్పించబడునని, విద్యార్హత ఏదైనా డిగ్రీ కోర్స్ కలిగి ఉండాలని, వయస్సు పరిమితి: 18-26 సంవత్సరాల మధ్యన ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 29న ఉదయం 10.00 గంలకు ఐటిడిఎ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరుకాగలరని కోరుతూ పూర్తి సమాచారం కొరకు 6302608905, 8247255859 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని ఆయన తెలిపారు.






# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్ యలమంచి సీతారామయ్య భవనం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దుమ్ముగూడెం మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు, మండలంలో సిపిఎం పార్టీని పూర్వవైభవాన్ని తీసుకొని



రావాలని ప్రతి పార్టీ కార్యకర్తలు నాయకులు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు. పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు. పెన్షన్లు మంజూరు చేయాలని అంతర్గత రోడ్ల సమస్యను పరిష్కారం చేయాలని ఇంకా అనేక సమస్యల మీద పనిచేసే విధంగా సిపిఎం పార్టీ అభ్యర్థులు కృషి చేస్తారని కచ్చితంగా గెలిపించాలని దుమ్ముగూడెం మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యురాలు కొర్స చిలకమ్మ, మర్మం చంద్రయ్య,సరియం కోటేశ్వరరావు,బొల్లి సత్యనారాయణ, యలమంచి శ్రీనుబాబు, కొమరం చంటి,సోయం వీరాజ్,కూరం వీరభద్రం, మహమ్మద్ బేగ్, కాకా కృష్ణ, మాజీ సర్పంచులు మర్మం సమ్మక్క,పూనెం కనకదుర్గ, మిడియం జయ, సోయం పార్వతి, గుడ్ల రామ్మోహన్ రెడ్డి, మడకం మహేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ నిరసన

సారపాక ,నవంబర్ 27, ప్రభాతవార్త: సారపాక లోని ఐటిసి పిఎస్పిడి కర్మాగారంలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఐటిసి పిఎస్పీడీ ప్రధాన గేటు ముందు బుధవారం జీవో కాపీలను తగల పెడుతూ నిరసన తెలియజేశారు. కార్మికులందరూ నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అన్ని ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొని ప్రసంగించారు .ఐఎన్టియుసి అధ్యక్షులు గోనే రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అమలు చేస్తున్న విధానాలను ఖండించాలని, ఇటీవల తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వలన కార్మికులు నష్టపోతారని దీనికి వ్యతిరేకంగా దేశంలో ఉన్న కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగానేఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన 14 రోజుల తర్వాత సమ్మె చేయవలెను ఈ నూతన కోడ్ ప్రకారం సమ్మె నోటీసు ఇచ్చిన 60 రోజుల తర్వాత సమ్మె చేయవలెనని నిబంధన ఉంది దీనిని యాజమాన్యాలు కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అవకాశం కల్పిస్తుంది ఇది కార్మికుల సమ్మె హక్కును కాలరాయటానికి తీసుకొచ్చిన చట్టంల ఉందని తెలిపారు. వర్కింగ్ అవర్స్: వర్కింగ్ అవర్స్ ను పెంచుకునే సదుపాయాన్ని యాజమాన్యాలకు కల్పిస్తుంది అదేవిధంగా ఉద్యోగ భద్రత కోల్పోతారని అన్నారు. ట్రేడ్ యూనియన్లకు ఎటువంటి హక్కులు లేకుండా కార్పొరేట్ కు పెద్దపీట వేస్తూ



కార్మికుల నష్టం చేకూర్చే విధంగా ఈ కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొస్తుందన్నారు. ఈ చట్టాలను వెంటనే రద్దు పరుస్తూను కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలి డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు సాని కొమ్ము శంకర్ రెడ్డి. సింగమనేని ప్రసాద్. వెంకటేశ్వర్లు. జీవన్ రెడ్డి. షేక్ అబ్దుల్ సలీం. కాంట్రాక్ట్ కార్మిక నాయకులు పా షకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మానే రామకృష్ణ

**ఉద్యమ నేత మానేకు పట్టం**

**కార్యకర్తల్లో నూతన ఉత్తేజం**

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణ పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఉద్యమ నేతకు అధిష్టానం పట్టం కట్టడం కట్టడంతో పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపింది. మానే రామకృష్ణ తెలంగాణ ఉద్యమకారుడుగా 2008 నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. అంతేకాదు ఈ ప్రాంతంలో మానెకు గట్టి పరిచయాలు ఉన్నాయి. 2014లో భద్రాచలం ఎమ్మెల్యే స్థానానికి సైతం మానే పోటీ చేసి 12,860 ఓట్లు ఆనాడే సాధించారు. టీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జిగా చాలా కాలం పాటు పనిచేశారు. భద్రాచలం నియోజకవర్గంలో ఆయనకు మంచి పేరుంది. వివాదరహితుడుగా, సౌమ్యుడుగా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణ పేరును వ్యూహాత్మకంగా తెరపైకి తెచ్చింది. భద్రాచలం నియోజకవర్గంలో సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ తన రాజనీతి చతురతను ప్రదర్శించి మానే రామకృష్ణను బరిలోకి దించారు. మానే గెలుపు ద్వారా బిఆర్ఎస్ ను బలోపేతం చేసి మన్యంలో గులాబీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. గతంలో రెవిన్యూ శాఖలో వీఆర్వో గా పని చేసిన మానే ఆనాడు ఉద్యమ సమయంలో ఉద్యోగానికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీలో కొనసాగుతున్నారు. 2014 తర్వాత జరిగిన రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మానేకే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ అది సాధ్యం కాలేదు. తనకు ఎమ్మెల్యే టికెట్ వచ్చినా రాకపోయినా మానే ప్రజల మధ్య ఉంటూ వచ్చారు. ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాల్లో మానే చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణను భద్రాచలం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దించటంతో ఆయన గెలుపు నల్లేరుపై నడకే అని జోరుగా ప్రచారం సాగుతోంది. మానే పై స్థానికులకు ఉన్న సానుభూతి గెలిపిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా స్థానిక ఆదివాసి నేతకే బిఆర్ఎస్ మద్దతు తెలిపింది.



# జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్కు నర్సాపురం విద్యార్థుల సిద్ధం..

దుమ్ముగూడెం ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంగళవారం నుండి ప్రారంభమవుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం విద్యార్థులు అద్భుతమైన నాలుగు సైన్స్ ప్రాజెక్టులతో పాల్గొనబోతున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు వ్యర్థ పదార్థాలతో కాలుష్య నివారణకు ఈ ప్రాజెక్టులు ఎంత ఉపయోగపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు విద్యార్థులను, తయారీకి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ ప్రాజెక్టులు చేయడానికి విద్యార్థులకు సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు చుకాకి శ్రీనివాసరావు, రామారావు చిలకమర్రి శ్రీనివాసు, రత్నకుమారి, తిరుపతిరావు, విజయబాబు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# కోర్టు ఆవరణలో అంబేద్కర్కు ఘన నివాళి

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త : భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు భద్రాచలం బార్ అసోసియేషన్ మరియు కోర్టు సిబ్బంది ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ రోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది అవులూరి సత్యనారాయణ మాట్లాడుతూ .. భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలో రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్క పౌరుడికి అందేలా పాలకులు పరిపాలించనప్పుడే రాజ్యాంగానికి విలువ అని ప్రతి ఒక్క పౌరుడు కి రాజ్యాంగపు విలువలు విధులు హక్కులు తెలియపరిచేలా అవగాహన సదస్సులు మరిన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు సాధనపల్లి సతీష్, బండారు రమేష్ కోర్టు సూపరింటెండెంట్ రామచంద్రరావు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

**అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

బూర్గంపహాడ్ ,నవంబర్ 27, ప్రభాతవార్త :నేటి నుండి సర్పంచ్ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న 18 గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణకు మండల ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా మండల వ్యాప్తంగా 8 రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల ఎన్నికల అధికారి జమలారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీలైన బూర్గంపహాడ్ నామినేషన్లు బూర్గంపహాడ్ గ్రామపంచాయతీకార్యాలయంలో, సారపాక నామినేషన్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో, నాగినేనిప్రోలు నామినేషన్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నారని తెలియజేశారు. ఇరవెండి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇరవెండి, మోతే, తాళ్ల గొమ్మూరు,కోయగూడెం పంచాయతీల సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నారు. లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో లక్ష్మీపురం ,నకిరపేట, టేకుల చెరువు ,వేపల గడ్డ గ్రామపంచాయతీలలో పోటీ చేసి సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించినున్నారు. ముసలి మడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో ముసలిమడుగు కృష్ణసాగర్ సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరించనున్నారు. మొరంపల్లి బంజర గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొరంపల్లి బంజర సోంపల్లి గ్రామ పంచాయతీల సర్పంచ్ వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నారు. పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పినపాక పట్టి నగర్ ,ఉప్పుసాక, అంజనాపురం సర్పంచ్ అభ్యర్థులు వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నారని పేర్కొన్నారు. నామినేషన్లు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించనున్నారు.

## చిన్నారులకు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:** జిల్లాలో 05 సంవత్సరాలలోపు వయసు గల పిల్లల ఆధార్ నమోదు చేయిం చాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో విద్య,గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, పంచాయతీ, తపాలా,మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మాని టరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవ త్సరాలు దాటిన వారు ఆధార్ బయో మెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం ఆధార్ కార్డుల సంఖ్య 10,57,427 అని మిగిలిన వారిని అందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నెలలో మొదటి వారంలో ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఆధార్ కార్డు లేని పిల్లల వివరాలను నివేదికలు తయారు చేయాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆధార్ కార్డు లేని పిల్లల వివరాలను సేకరించి నివేదికలు అందించాలని ఆదేశించారు వచ్చే మార్చి నాటికి జిల్లా వ్యాప్తంగా అందరికీ ఆధార్ కార్డ్ తప్పనిసరిగా ఉండాలని ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి ఒకటవ తేదీ వరకు బయోమెట్రిక్ సవరణల ను ఖచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనంతరం అవసరమైన చోట ఆధార్ క్యాంపులను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొంతమందికి రెండు ఆధార్ కార్డులు మంజూరు అయ్యాయని దానివల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ఆ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డిప్యూటీ కలెక్టర్ మురళి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈడియం సైదేశ్వర రావు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవల నాణ్యత పెంపునకు నిరంతర పరిశీలన అవసరం...

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్...



**కొత్తగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించదుకు గాను ఆస్పత్రులపై నిరంతర పరిశీలన అవసరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందుక్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు పురోగతిపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ వైద్యసంస్థల నమోదు, నిబంధనల అమలు, సేవల నాణ్యత మరియు ప్రజారోగ్య పరిరక్షణ అంశాలపై విస్తృతంగా చర్చ జరిపి, 46 ప్రైవేట్ ఆసుపత్రులకు శాశ్వత రిజిస్ట్రేషన్ మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ గారు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ పొందిన ఆసుపత్రులు ప్రభుత్వ నియమ నిబంధనలు, పరికరాల సక్రమ వాడకం, అర్హత కలిగిన వైద్య సిబ్బంది నియామకం, అత్యవసర సేవల అందుబాటు, పరిశుభ్రత ప్రమాణాలు వంటి అంశాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రులపై క్రమానుగత తనిఖీలు అత్యంత కీలకం అని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రులను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల్లో ఎలాంటి నిర్లక్ష్యం, రికార్డు లోపాలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతున్న మూఢనమ్మకాల ఆధారిత వైద్యపద్ధతులు ప్రజారోగ్యానికి ప్రమాదమని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో, గ్రామాల్లో పనిచేసే వైద్యసిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందించి, ప్రజల్లో శాస్త్రీయ వైద్యసేవలపై అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య విభాగం, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్యాధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను బలపర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఐఎంఏ సెక్రటరీ అండ్ డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ తుకారాం రాథోడ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. ప్రసాద్, డిప్యూటీ డెమో నాగలక్ష్మి , జూనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 26, ప్రభాతవార్త:** త్రివేణి పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారని, ఇది భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 26 న మన దేశంలో జరుపుకుంటారని,నవంబర్ 26, 1949న, భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1949 నవంబర్ 26 న భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించింది, ఇది 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది.కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 2015 నవంబర్ 19న ఈ ఉత్సవాలను నిర్వహించాలని భారత ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించిందని, నవంబర్ 26వ తేదీ పౌరుల్లో రాజ్యాంగ విలువలను పెంపొందించేందుకు ప్రతి ఏటా ఖిరాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ మురళి కృష్ణ , వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా క్యాంపస్ ఇన్చార్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాదచారుల హక్కులకు ప్రాధాన్యం..

### - ఖమ్మంలో ఫుట్‌పాత్ క్లీనప్ డ్రైవ్ వేగం




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త నవంబర్ 26:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పాదచారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నగరాన్ని మరింత క్రమబద్ధంగా మార్చే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరంలో పెరుగుతున్న ఫుట్‌పాత్ ఆక్రమణలను పూర్తిగా తొలగించేందుకు దీనికి సిబ్బంది మరియు మున్సిపల్ ఫీల్డ్ టీములు సంయుక్తంగా క్లీనప్ డ్రైవ్ను వేగవంతంగా నిర్వహించాయి.నగరంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై చిన్నదుకాణాలు, వ్యాపార స్టాళ్లు, నిలిపిన వాహనాలు, కబాట్లు, నిర్మాణ సామగ్రి వంటి అనేక అడ్డంకులు ఏర్పడి పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు అక్రమ ఆక్రమణలను పూర్తిగా తొలగించే కఠిన నిర్ణయం తీసుకున్నారు.డ్రైవ్లో భాగంగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన స్టాళ్లు, షెడ్లు, పెట్టెలు, వ్యాపార వస్తువులు, రోడ్డు మీద అడ్డంగా నిలిపిన రెండు, మూడు చక్రాల వాహనాలను తొలగించారు. వ్యాపారులకు పాదచారుల మార్గాలను మళ్లీ ఆక్రమించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, నియమాలు పాటించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.నగర శ్రేయస్సు, పాదచారుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ ప్రధాన ఉద్దేశ్యంగా చేపట్టిన ఈ ఆపరేషన్ నగరాన్ని శుభ్రంగా, అందంగా ఉంచడం ఎంతో ముఖ్యం అని అధికారులు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఈ ఫుట్‌పాత్ క్లీనప్ డ్రైవ్ను నిరంతరంగా కొనసాగిస్తామని, పాదచారులు ఎటువంటి అడ్డంకులు లేకుండా సురక్షితంగా నడిచే నగర వాతావరణాన్ని రూపొందించడంలో మున్సిపల్ శాఖ కట్టుబడి ఉన్నట్లు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.

## జూలూరుపాడులో వైభవంగా అయ్యప్పల ఇరుముడి మహోత్సవం



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 26:** మండల కేంద్రంలోని జూలూరుపాడు గ్రామంలో కొలువుదీరి ఉన్న శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయంలో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన మాలధారుల ఇరుముడి పూజా మహోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే మైసమ్మ తల్లి ఆలయంలో అయ్యప్ప స్వాములు భజన కార్యక్రమాలను నిర్వహించారు.నేరేళ్లకుంట శ్రీనివాస్ శర్మ మరియు బొమ్మకంటి నరసింహారావు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి దీక్షదారులు బెల్లంకొండ రామకృష్ణ స్వామి, యాగంటి గణేష్ స్వామి, మల్లం విక్రమ్ స్వామి, తాళ్లూరు సాయి స్వామి, పదం సురేష్ స్వామి, రామారావు స్వామి, తేజావతు.రాము స్వామి పలురు దీక్షదారులు ఇరుముడి పూజ అనంతరం అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలైకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప స్వామి మాలదారులు ఇరుముడి పూజా కార్యక్రమం సందర్భంగా మైసమ్మ తల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## ఆటో యూనియన్ మాజీ నేత వేమూరి గోపయ్య మృతి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 26:**



మండల కేంద్రమైన జూలూరుపాడు గ్రామం న్యూ కాలనీకి చెందిన ఆటో యూనియన్ మాజీ నేత వేమూరి గోపయ్య అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. బుధవారం ఆయన స్వగృహంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ఆటో యూనియన్ సభ్యులు గోపయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, నర్వనేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, వేమూరి కనకయ్య, పణితి వెంకటేశ్వర్లు, ఇల్లంగి గోపయ్య, పత్తిపాటి యోహాను, గోపాలకృష్ణ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

**చండ్రుగొండ ప్రభాతవార్త:** చండ్రుగొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి , భక్తాంజనేయ స్వామి ఆలయ సముదాయంలో శ్రీవల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దివ్య కల్యాణం కన్నుల పండువగా జరిగింది.



బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1: 30 వరకూ అంగరంగ వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించడానికి వందలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణానికి తరలి వచ్చారు. ఉదయం నుంచే స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. వేద పండితులు, మంత్రోచ్చారణలతో వైభవంగా స్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. పురోహితులు విప్పర్ల వెంకట రామకృష్ణమూర్తి, వేణు శర్మ, అధ్వర్యంలో ఆలయ అర్చకులు కళ్యాణ వేడుక నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య స్వామివారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన పోలీసులు..

లక్ష్మీ         మ్దేవిపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ





ఎన్నికల నేపథ్యంలో భాగాగా ఈరోజు నామినేషన్ కేంద్రాలను, పోలింగ్ కేంద్రాలను ఎస్హెచ్.ఒ. లక్ష్మీ         మ్దేవిపల్లి రమణ రెడ్డి, ఎస్సై చంద్రశేఖర్ లు పరిశీలించారు. అనంతరం ఎస్సై రమణారెడ్డి మాట్లాడుతూ... ఎన్నికలు శాంతియుతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సవ్యంగా జరిగేలా ప్రజలు యువత, స్థానిక నాయకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచనలు అందించారు.

## అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనది

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదని దీక్ష తీసుకుంటే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 41 రోజుల దీక్ష చేపట్టి, ఇరుముడి కట్టుకొని, శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వెళుతున్న దీక్షపరులను కొత్వాల అభినందించారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కొత్వాల, సతీమణి విమలాదేవి దంపతులు పూజలు చేశారు. శబరిమలై వెళుతున్న భక్తులకు వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. నిత్యం భగవత్ నామస్మరణ చేస్తే భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాల్వ భాస్కరరావు స్వామి, కనగల రాంబాబు, మిరియాల కమలాకర్ స్వామి, మల్లెల నాగేందర్ స్వామి,వనమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ డెమో ఫార్మ్ ప్రకారం సమీకృత వ్యవసాయం చేస్తున్న మహిళా రైతు

### - అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

లక్ష్మీ         మ్దేవిపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త: బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ లక్ష్మీ         మ్దేవిపల్లి మండలం, లోతువాగు గ్రామంలోని పడిగ అపర్ణ నిర్వహిస్తున్న సమీకృత వ్యవసాయ యూనిట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమీకృత వ్యవసాయంలో అవలంబిస్తున్న పద్ధతులు తీసుకుంటున్న చర్యలు, మార్కెటింగ్ బూర్గంపహాడ్ మండలం, బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మోడల్ డెమో ఫార్మ్‌ను ఆదర్శంగా తీసుకుని సమీకృత వ్యవసాయం చేపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అపర్ణ తమ పొలంలో మొత్తం 7 రకాల ఫార్మ్ మరియు లైవ్‌స్టాక్ యూనిట్లు, కౌజుపిట్టలు, నాటు కోళ్లు, బాతులు, కొర్రమేను చేపలు, మేకల పెంపకం, కూరగాయల సాగు, మునగ సాగు విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు కలెక్టర్ అభినందించారు. ఈ విధానం వలన జిల్లాలో మరింతమంది రైతులు సమీకృత వ్యవసాయం వైపు ముందుకు వస్తారని ఆశాభావం వ్యక్తం



చేశారు. అనంతరం చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీలోని మహిళా సభ్యురాలు పి. జ్యోతి పెంచుతున్న కౌజుపిట్టల యూనిట్ను కూడా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కౌజుపిట్టల పెంపకంతో నెలకు కనీసం రూ. 10,000 ఆదాయం పొందవచ్చని, వీటి గుడ్లకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడమే కాకుండా, వీటి గుడ్లలో అధిక ప్రోటీన్ ఉండటం వల్ల జిమ్‌కు వెళ్లే యువత కృత్రిమ ప్రోటీన్ పౌడర్లు వాడకుండా ఇవి తీసుకుంటే మంచి ప్రయోజనం ఉంటుందని, వీటి గుడ్లతో పచ్చళ్ళు తయారు చేస్తే మార్కెట్లో మరింత డిమాండ్ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యచందన , రెండు మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## చరిత ఆర్గానిక్ యూనిట్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

పాల్వంచ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:



సేంద్రియ ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. బుధవారం పాల్వంచ మండలం కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన చరిత సేంద్రియ కౌజు పిట్టల పెంపకం యూనిట్ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా యూనిట్‌లో అమలవుతున్న సేంద్రియ పద్ధతులు, కౌజు పిట్టల పెంపకం విధానాలు, పరిశుభ్రత ప్రమాణాలు, ఉత్పత్తి ప్రక్రియలు, ప్యాకేజింగ్, మార్కెటింగ్ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. యూనిట్‌లో సేంద్రియ విధానాల్లో తయారుచేసే ఉత్పత్తులు విస్తృతంగా ఉన్నాయి. మునగాకు ఉత్పత్తులు, చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు, ఇప్ప లడ్డు, ఇప్ప నూనె, లెమన్ టీ, కారం పొడులు, పచ్చళ్ళు, హెర్బల్ సోప్‌ల సహా మొత్తం 102 రకాల ఉత్పత్తులు సేంద్రియ పద్ధతిలో తయారుచేసి విక్రయిస్తున్నారు. గ్రామీణ వనరులను వినియోగిస్తూ, సోలార్ సిస్టమ్ ద్వారా ఉత్పత్తులను ఎండబెట్టి, రసాయన రహిత విధానంలో ప్రజలకు అందించడం ప్రత్యేకత. పరిశుభ్రత, ప్యాకేజింగ్, మార్కెటింగ్ విధానాలను కలెక్టర్ ప్రశంసించారు. యూనిట్‌లో సేంద్రియ పద్ధతుల్లో ఆరోగ్యకరమైన కౌజు పిట్టల



గుడ్లు, మాంసం ఉత్పత్తి చేయడం, స్థానిక మార్కెట్‌లో మంచి ఆదరణ పొందడం కూడా కలెక్టర్ అభినందనీయమని చెప్పారు. పక్షులకు అందించే ఆహార దాన సిద్ధం పద్ధతి, గాలి ప్రసరణ, షెడ్, పరిశుభ్రత చర్యలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సేంద్రియ ఉత్పత్తులపై భవిష్యత్తులో అత్యధిక డిమాండ్ ఉంటుంది. ఆరోగ్యంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన దృష్ట్యా సేంద్రియ విధానాలు తప్పనిసరి అవుతున్నాయి అని, కౌజు పిట్టల పెంపకానికి అవసరమైన దానాన్ని బయటి మార్కెట్ నుండి కొనుగోలు చేయకుండా, మొక్కజొన్న పిండి, పల్లి చెక్క వంటి స్థానిక వనరులను ఉపయోగించి సేంద్రియ పద్ధతిలో తయారు చేయడం ద్వారా రైతులకు ఖర్చులను తగ్గించడమే కాక, ఉత్పత్తుల నాణ్యతను పెంచుతుంది, అని సూచించారు. జిల్లా వ్యాప్తంగా కౌజు పిట్టల పెంపకంపై ఆసక్తి పెరుగుతోందని, ఇటువంటి యూనిట్లు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయని. భవిష్యత్తులో ఈ యూనిట్ ద్వారా కౌజు పిట్టల పెంపకానికి అవసరమైన దానాన్ని ఇతర గ్రామాలకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించవలసిందిగా సూచించారు. కలెక్టర్ పరిశీలన కార్యక్రమంలో చరిత ఆర్గానిక్ యూనిట్ చైర్మన్ జయ, డాక్టర్ సోమరాజు దొర, యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శ్రీవిద్య విద్యార్థులను అభినందించిన కలెక్టర్...

లక్ష్మీ         మ్దేవిపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:





స్కూల్ గేమ్స్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన రైఫిల్ షూటింగ్ కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో స్థానిక శ్రీవిద్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. షూటింగ్ అండర్ 17 లో 133 పాయింట్లు సాధించి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. కరాటే రాష్ట్ర స్థాయి పోటీల్లో కే ఆశ్రుత్ అత్యంత ప్రతిభ కనబరిచాడు. వీరిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యాసంస్థల చైర్మన్ ఎంవి చౌదరి, సీఈవో చైతన్య కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు సుజిత్ కుమార్, ఇన్చార్జ్ ఏడుకొండలు, అమూల్ పాలేకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పారిశుధ్య పరిస్థితి అత్యంత దారుణం వెంటనే చర్యలు తీసుకోవాలని

### - బీజేపీ పార్టీ డిమాండ్

పాల్వంచ టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలో పారిశుధ్య కార్యకలాపాలు తీవ్రంగా నిర్వీర్యమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్ కార్యాలయం లో నూతన కమిషనర్ వీ. అభిలాష్, మేనేజర్ సత్యనారాయణకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మినహా అనేక కాలనీల్లో పారిశుధ్య పనులు సక్రమంగా జరగకపోవడంతో చెత్త పేరుకుపోవడం, మురికి కాలువలు మూసుకుపోవడం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం వంటి సమస్యలు ఉత్పన్నమై ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు అని పేర్కొన్నారు. ఇందిరా కాలనీ – తెలంగాణ నగర్, కొత్తూరు – బంగారుజాల ప్రాంతాలు, నవభారత్ ఏరియాలో అనేక కాలనీలు అత్యంత దారుణంగా ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో వచ్చిన నీరు, మట్టి పేరుకుపోవడంతో డ్రైనేజీలు పూర్తిగా మూసుకుపోయాయని వారు వివరించారు. అలాగే, పట్టణంలో జనాభా పెరిగినా మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సంఖ్య పెంచకపోవడం వల్ల అనేక ప్రాంతాల్లో శుభ్రత పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య సిబ్బందిని తక్షణమే పెంచాలని వారు డిమాండ్ చేశారు. పాల్వంచ పట్టణంలో కోతులు, వీధికుక్కలు, పందులు విపరీతంగా పెరిగి ప్రత్యేకంగా పిల్లలు, మహిళలు, వృద్ధులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రధాన రహదారులపై మాత్రమే కుక్కలను పట్టడం జరుగుతుండగా, కాలనీల్లో తిరిగే వీధికుక్కలను పట్టించుకోకపోవడం, కోతులు ఇళ్ల పైకప్పులు, వీధుల్లో విపరీతంగా తిరగడం, పందులు చెత్త ప్రాంతాల్లో తిరిగి కాలనీల్లో అసౌకర్యం కలిగించడం వంటి సమస్యలు తో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురిఅవుతున్నారు. కోతులను పట్టుకొని అడవుల్లో వదిలేయాలని, వీధికుక్కలు, పందులను పట్టుకొని పట్టణానికి దూరంగా వదిలేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీకి విజ్ఞప్తి చేశారు. పాల్వంచ ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు మానుపురి ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ రాజు, మాజీ పట్టణ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,రొయ్యల రమేష్, పరిమి శ్రీనివాస్, నాగేంద్ర బాబు, అశోక్, నాగరాజు, శ్రీను, కిరణ్, క్రాంతి, రుద్ర, శ్రీనుగౌడ్, హాథిరామ్, వీరాస్వామి, కిషన్ లు పాల్గొన్నారు

# మధిరలో పర్యటించిన పొంగులేటి ఎంపీ రఘురాం రెడ్డి

మధిర నవంబర్ 26 ప్రభాతవార్త :



రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి బుధవారం మధిరలో పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా



అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమార్తె రమ్యకృష్ణారెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అక్కడినుండి ఆయన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యన్నం కోటేశ్వరరావు ఇంటికి వెళ్లిన ఆయన కోటేశ్వరరావు రజిని దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల కోటేశ్వరరావు తండ్రి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలు మంత్రి పొంగులేటి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు, దేవిశెట్టి రంగారావు, కటికల సీతారామిరెడ్డి, ఎర్రగుంట రమేష్ చావలి రామరాజు, దోర్నాల రవి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో పదోన్నతి పొందిన అధికారులకు ఘన సన్మానం

**- బదిలీపై వచ్చిన కొత్త ఏఈ, ఏడిఈలకు ఘన స్వాగతం**

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండలోని నవతేజ ఫంక్షన్ హాల్లో బుధవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన అధికారులకు వీడ్కోలు, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులకు ఆహ్వానం పలుకుతూ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు, రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్. నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. ముదిగొండలో ఏఈగా విధులు నిర్వహించిన ఏం. శ్రీనివాసరావు పదోన్నతి కారణంగా ఎడిఇ మరిపెడకు బదిలీ కాగా, ఏడిఇగా పనిచేసిన సిహెచ్. సత్యనారాయణ డిఇ వరంగల్‌గా పదోన్నతి పొందారు. నూతనంగా



ముదిగొండలో బాధ్యతలు స్వీకరించిన జె. రమ్య ఎడిఇగా, కె. రామకృష్ణ ఏఈగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పమ్మి ఏ ఈ నారాయణ మరియు ముదిగొండ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని, పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి నుండే నామినేషన్లు

**- తొలివిడతలో నాలుగు మండలాలు**

**- క్లస్టర్ల వారిగా నామినేషన్లకు ఏర్పాట్లు**

**మధిర నవంబర్ 26 ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియకు నేటి నుండి నామినేషన్లను స్వీకరించనున్నారు. 27 నుండి ప్రారంభం కానున్న తొలి విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మధిర నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మధిర బోనకల్ చింతకాని మండలాలు ఉన్నాయి. ముదిగొండ మండలం రెండో విడత ఎన్నికల షెడ్యూల్లో ఉంది. మధిర మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను 236 వార్డులు ఉన్నాయి. ఎర్రుపాలెం మండలంలో 31 పంచాయతీల గానం 284 వార్డులు చింతకాని 26 పంచాయతీలు 248 వార్డులు బోనకల్ 22 పంచాయతీలు 210 వార్డులు ఉన్నాయి. తొలి విడతలో ఈ మండలాలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ గురువారం నుండి ఈనెల 29 వరకు కొనసాగనుంది. మధిర మండలంలో 27 గ్రామ పంచాయతీలను 7 క్లస్టర్గా విభజించి ఆయా గ్రామ పంచాయతీల కు సంబంధించిన సర్పంచ్ అభ్యర్థులు వార్డుల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు గాను క్లస్టర్ కేంద్రంగా ఉన్న గ్రామపంచాయతీలో ఏర్పాట్లు చేశారు. మధిర మండలంలో క్లస్టర్లు ఇవే: మల్లారం క్లస్టర్లో మల్లారం రొంపిమల జాలిమూడి రామచంద్రపురం గ్రామాలు ఉన్నాయి. సిరిపురం క్లస్టర్ గా సిరిపురం వెంకటాపురం మునగాల వంగవీడు గ్రామాలు, ఆత్కూరు క్లస్టర్ పరిధిలో ఆత్కూరు నక్కలగరువు కాజీపురం, సిద్దినేనిగూడెం క్లస్టర్ పరిధిలో సిద్దినేనిగూడెం నాగవరప్పాడు సైదల్లిపురం ఖమ్మంపాడు పరిధిలో



ఖమ్మంపాడు చిలుకూరు తొండల గోపవరం దెందుకూరు గ్రామాలు, రాయపట్నం క్లస్టర్ పరిధిలో రాయపట్నం అల్లినగరం బయ్యారం పంచాయతీలను చేర్చారు. క్లస్టర్ కేంద్రంలోనే నామినేషన్లు దాఖలు చేయాలి నామినేషన్ పత్రాలను ఆయా క్లస్టర్ కేంద్ర పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని, అభ్యర్థులు నిబంధనల మేరకు డిపాజిట్ చెల్లించడంతోపాటు రిజర్వేషన్లకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాన్ని చేయాల్సి ఉంటుందని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు వెల్లడించారు. నామినేషన్ వేసే వ్యక్తులు స్వయానా నామినేషన్ దాఖలు చేయాలి ఏ ఇతరుల నుండి నామినేషన్లు స్వీకరించబడవనీ తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పోటీ చేసే వ్యక్తి నిబంధనలకు లోబడి కొత్త ఎకౌంటును ఓపెన్ చేసి ఆ అకౌంట్ వివరాలు అఫిడవిట్ నామినేషన్ అప్లికేషన్ పూర్తిగా పూర్తి చేయాలన్నారు. సర్పంచి పోటీ చేసే జనరల్ కేటగిరీకి సంబంధించి రూ2 వేలు, ఎస్సీ, ఎస్టి, బీసీ 1వేయి రూపాయలు, వార్డు మెంబర్ కు పోటీ చేసేవారు జనరల్ కేటగిరి రూ.500 ఎస్సీ ఎస్టీ బీసీ రూ.250లు నామినేషన్ రోజే చెల్లించాల్సి ఉందని తాహాసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు.

# సేవాస్ఫూర్తికి సత్కారం

**- ముదిగొండ వైద్య అధికారిణి**

**డాక్టర్ అంకం అరుణాదేవికి పదోన్నతి**

ముదిగొండ ప్రభాతవార్త:





వైద్య వృత్తి అంటే సేవ" ఈ మాటకు నిజమైన అర్థం చెప్పిన వైద్యురాలు డాక్టర్ అంకం అరుణాదేవి. గ్రామీణ జనాభాకు అంకితభావంతో వైద్య సేవలు అందిస్తూ ప్రతి రోగికి ప్రత్యేక శ్రద్ధ చూపిన ఆమెకు తగిన గౌరవం దక్కడంతో మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిణిగా సేవలందిస్తూ పేద ప్రజలు ఆసుపత్రికి వచ్చిన ప్రతి సందర్భంలో ప్రేమతో, ఓర్పుతో, అందుబాటులో ఉంటూ చికిత్స అందించడం ఆమె ప్రత్యేకత. అత్యవసర సమయంలో ఎప్పుడూ అందుబాటులో ఉండి ప్రాణాపాయ పరిస్థితుల్లో ఎంతోమందికి వైద్య సహాయం అందించి కుటుంబాలకు ఆదరణగా నిలిచింది. తొటి ఉద్యోగులతో కూడా ఆమె చూపిన గౌరవం, ప్రేమ, అర్థం చేసుకునే స్వభావం ఆమెను అందరికీ దగ్గర చేసింది. అలాంటి డాక్టర్ అరుణాదేవికి పదోన్నతి రావడంతో సహోద్యోగులు ఆనందంగా వినూత్నంగా పూలవర్షంతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణాదేవి మాట్లాడుతూ "సేవ చేయడం నా బాధ్యత. ప్రజల ప్రేమే నాకు అతిపెద్ద బలం" అని అన్నారు.




# స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


బోనకల్, ప్రభాతవార్త :



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి నళిని శ్రీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1947 లో భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కుడిన మన దేశానికి ఒక దృఢమైన ప్రజాస్వామ్య బద్ధమైన ఒక రాజ్యాంగం కావాలని నిర్ణయించడం జరిగింది. భారత రాజ్యాంగ డ్రాఫ్టన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మరియు సమన్యాయం ప్రజలందరికీ సమాన హక్కులు మన రాజ్యాంగంలో పొందుపరిచా రు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1949 నవంబర్ 26వ తేదీన భారత ప్రభుత్వా వానికి రాజ్యాంగాన్ని అప్పగించారు. ఈ రోజునే రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1950 జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాము, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి కృషిని గొప్పతనాన్ని మనం స్మరించుకోవాలి అని తెలియజే ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీ కాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యూఎం కృష్ణ, యు డి సీ మదర్ సాహెబ్, ఎల్ డి సి జశ్వంత్, రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, ఓయస్ అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బీమా చెక్కును అందించిన తుపాకుల యలగొండ స్వామి

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రైతు బంక సత్యనారాయణ ఇటీవల మరణించడంతో వారి కుటుంబం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ముదిగొండ సొసైటీ ఆర్థికంగా అండగా నిలిచింది. సొసైటీ లో బీమా సభ్యత్వం ఉండడంతో మృతుడి భార్య సలోమికి రూ.50 వేల బీమా చెక్కును సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, డైరెక్టర్ రాయల శ్రీనివాస్‌రావు, ఇన్‌చార్జ్ సీఈఓ బాషా పాల్గొన్నారు. బాధిత కుటుంబం పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా సొసైటీ సభ్యుల సంక్షేమానికి అండగా ఉంటామని చైర్మన్ యలగొండ స్వామి తెలిపారు.

# జిల్లాలో పార్టీ పటిష్టత కోసం పాటుపడాలి...

## - భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు

## - మంత్రి పొంగులేటిని, ఎంపీ ఆర్ఆర్ఆర్‌ను కలిసిన "తోట"



**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

జిల్లాలో పార్టీ పటిష్టత కోసం అందరిని కలుపుకుంటూ ముందుకు సాగాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన తోట దేవిప్రసన్న బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఆర్ఆర్ఆర్ ఆమెను అభినందించారు. భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ భవిష్యత్తు కార్యక్రమాలపై ముఖ్యమైన సలహాలు, సూచనలు చేశారు. పార్టీ బలోపేతం, కేడర్‌కు ఉత్సాహం, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సాగాల్సిన పార్టీ చైతన్య కార్యక్రమాలపై పలు సలహాలు ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఉన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఆర్సి హెచ్పిలో భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగినది. ఈ యొక్క భారత రాజ్యాంగ దినోత్సవం 1947 అక్టోబర్ 27న మొదటి సమావేశం ఏర్పాటు చేసి రాజ్యాంగం ముసాయిదా కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కమిటీకి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా సంఘానికి చైర్మన్గా ఎన్నుకోవడం జరిగినది. అప్పటినుండి 1949 నవంబర్ 26 నాడు రాజ్యాంగ రసించి రెండు సంవత్సరంల 11 నెల 18 రోజులు సమయం పట్టింది అందుకు ఈ రోజున భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం జరిగినది. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ ఫోటోకి హెచ్ ఓ డి అజ్మీర శ్రీనివాస్ పూలదండ వేయడం జరిగినది. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో జే. లింగ, ఎస్ఇ, యశస్వి, గట్టయ్య , ఏఐటీయూసీ చెరుపల్లి నాగరాజు, శనిగ ప్రభాకర్, ఉరుసు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద స్టూడెంట్స్‌కు అండగా గ్రామ స్వరాజ్య సంస్థ

## - పేద స్టూడెంట్స్‌కు సైకిళ్లు పంపిణీ చేసిన జడ్జీ మెండు రాజమల్లు

## - 200 మంది స్టూడెంట్స్‌కు సైకిల్స్ పంపిణీ

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**



పేద స్టూడెంట్స్ అండగా గ్రామ స్వరాజ్య సంస్థ ఉందని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు పేర్కొన్నారు. చుంచుపల్లి మండలంలోని రాంనగర్లోని గ్రామ స్వరాజ్య సంస్థ ఆఫీస్లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో పేద స్టూడెంట్స్కు ఆయన సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు. గ్రామ స్వరాజ్య సంస్థ గవర్నమెంట్ స్కూల్స్లో చదువుతూ దూరాభారంతో ఇబ్బంది స్టూడెంట్స్కు సైకిల్స్ పంపిణీ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎంతో మంది పేద స్టూడెంట్స్ దూరంలో ఉన్న స్కూల్స్కు సక్కగా వెళ్లలేక మధ్యలోనే మానేస్తుండడం బాధాకరమన్నారు. పట్టుదలతో చదివి స్టూడెంట్స్ ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. గ్రామస్వరాజ్య సంస్థ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించాలన్నారు. సంస్థ సీఈఓ ప్రదీప్ తో పాటు సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలోని చుంచుపల్లి మండలంతో పాటు మారుమూల ఏజెన్సీ గ్రామాల్లోని మొత్తం 200 మంది పేద స్టూడెంట్స్ సైకిల్స్ పంపిణీ చేస్తోందన్నారు. తమ సంస్థ ప్రజలతో కలిసి పనిచేస్తూ ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ డీకొండ దుష్యంత్ కుమార్, పుష్పరాజు, పెండకంట్ల హరికృష్ణ, హరీష్, బాబూరావు, రవి రెగల్లా పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం చదవాలి

## - ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## - జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**





కొత్తగూడెం ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం చదవాలని,రాజ్యాంగం తోనే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుక నిర్వహించారు ఈ కార్యక్రమానికి జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ దేశ మూల వాసులైన బహుజనులకు మానవ హక్కులు నిరాకరించబడి జంతువుల కంటే హీనంగా చూడబడుతూ అంటరానితనం అసమానత వేళ్ళూని ఉన్న సమయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మార్పును కోరుతూ ఎన్నో హక్కులను సాధించడం వల్లనే ఈనాడు బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనార్టీలకే కాకుండా అగ్ర కులాలలోని పేదలకు,మహిళలకు కూడా హక్కులు కల్పించబడ్డాయని,ఉదాహరణకు విద్యా హక్కు, స్వేచ్ఛగా మాట్లాడే హక్కు,ఆస్తి హక్కు,ఓటు హక్కు,మతస్వేచ్ఛ వంటి ఎన్నో హక్కులు పొందుతున్నామని,26 నవంబర్1949 భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఘనమైన రోజు అని ప్రతీ భారతీయ పౌరుడు గర్వంగా నేటి రోజును భారత రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహించుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజాస్వామ్యం,భారత రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాజ్యాంగేతర శక్తులు రాజ్యాంగం మీద విమర్శలు చేస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని వారిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతీ వ్యక్తిపై ఉందని రాజ్యాంగాన్ని మన ప్రాణం కన్నా మిన్నగా కాపాడుకోవాలని,అంబేద్కర్ ఆలోచనా విధానంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వినయ్,ప్రమోద్,కుంపటి శివ, బిట్టు, నీలా, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# నాలుగు లేబర్ నూతన చట్టాల వెంటనే రద్దు చెయ్యాలి

## - సింగరేణి ప్రధాన కార్యాలయంలో జాక్ ఆధ్వర్యంలో వినతిపత్రం

**రుద్రంపూర్, నవంబర్ 26 ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బుధవారం ప్రధాన కార్యాలయం ముందు నిరసన తెలిపి ఏ జి ఎం(పర్సనల్) అజయ్ కుమార్ కు మెమొరాండం అందజేశారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుంది అని కేంద్ర ఈ పై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రవతేకరణకు వైపు తీసుకెళ్తుంది అని అన్నారు. కార్మికులు ను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుంది అని మోదీ ప్రభుత్వం పై తీవ్ర స్థాయి లో విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 29 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని ముక్తకంఠంతో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయకపోతే నిర్వదిక సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు యాజమాన్యాన్ని హెంచరించారూ ఈ కార్యక్రమం లో ఎఐటియుసి వంగ వెంకట్, క్రిస్టోఫర్ ,సామల రాము, ఇంటాక్ త్యాగరాజన్,ఆల్బర్ట్, పితంబరం, సీఐటీయూ రాజారావు మరియు సుదీర్ , అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 26 ప్రభాతవార్త:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు అధికారులు, సిబ్బంది రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ స్ఫూర్తిని, విలువలను నిలబెడతామని, రాజ్యాంగానికి కట్టుబడి విధులు నిర్వర్తిస్తామని ఏ ఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, పౌరుల హక్కులు, విధులు, పోలీస్ వ్యవస్థలో దాని పాత్ర గురించి డిఎస్పీ సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఇతర ఏఆర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారికీ కౌన్సిలింగ్..

**- ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు**



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

మద్యం మత్తులో ప్రయాణం చేయడం ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నగరంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 39మంది వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ... మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురైఎంతోమంది ప్రాణాలూ పోగొట్టుకుంటున్నప్పటికి వాహనదారులు నిరక్ష్యంగా వ్యవహరించడం,వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడం, ఒకరు చేసే తప్పు వేరొకరి ప్రాణాల మీదకు తెస్తోందని అన్నారు, రహదారి భద్రతా నియమావళిని పాటించకుండా నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనాలు నడుపుతున్న వారి వల్లనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.




# శ్రీ ధర్మశస్తా దేవాలయంలో విశేష పూజలు

**- నూతన అయ్యప్ప దేవాలయంలో పంచలోహ పదునెట్టంబడిపై కేరళ సంప్రదాయంలో పూజలు**

**- స్కంద షష్ఠి సందర్భంగా జిల్లా జడ్జి కర్రి ఉమాదేవి ప్రత్యేక పూజలు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం బైపాస్ రోడ్డులో నూతనం గా నిర్మించిన శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప దేవాలయం లో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. జిల్లా జడ్జ్ కర్రి ఉమాదేవి హాజరై ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. మునుపెన్నడు లేని విధంగా నూతన దేవాలయం లో ఏర్పాటు చేసిన శ్రీ పంచలోహ పదునెట్టాంబడి పై శ్రీ ధర్మశాస్తా అన్నదాన సేవాసమితి ట్రస్ట్ సభ్యుడు జీడిమెట్ల లాలయ్య వెంకట్రావమ్మ కుమారుడు నాగేశ్వరరావు 18 వ పడి



మాలధారణ సందర్భంగా ఈ మొట్టమొదటి పడిపూజ నిర్వహించే అవకాశం దొరికింది. శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం, బైపాస్ రోడ్ చైతన్య నగర్ ఖమ్మం , నందు మొట్టమొదటి , పదునెట్టంబడి పూజ అలంకరణ భజన ,అల్పాహారం. కార్యక్రమం. గురుదేవుళ్ళు నారాయణ నంబూద్రి, ధర్మశాస్త్ర దేవాలయం , చైర్మన్ మేకల హనుమంతరావు, కోశాధికారి అట్లూరి మధు ,జాయింట్ సెక్రెటరీ టీవీ పుల్లం రాజు, సెక్రెటరీ గుర్రాల శ్రీనివాసరెడ్డి , ఆర్గనైజర్ సెక్రెటరీ సరిపూడి నాగేశ్వరరావు ల ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వందలాది మంది అయ్యప్పలు, గురు స్వాములు పీఠం స్వాములు కనుల పండుగగా తిలకించారు.

# శ్రీమద్భగవద్గీతా కంఠస్థ పోటీల ప్రథమ విజేతలు డి కృషిత, కే రిషిత, వల్లి వాగ్దేవి

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 26 ప్రభాతవార్త:**



తిరుమల తిరుపతి దేవస్థానం ఖమ్మం జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 2025 గీతా జయంతి ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఐఎంఎ హాల్ లో విద్యార్థినీ విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. నగరంలోని పలు పాఠశాలలు కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు ఈ కంఠస్థ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు.

**- ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలు**

జూనియర్ విభాగంలో విద్యార్థిని విద్యార్థులు ప్రథమ బహుమతి డి కృషిత, ద్వితీయ బహుమతి కె హేమహన్విత, తృతీయ బహుమతి ఆర్ రేష్మిత, ప్రత్యేక బహుమతి ఎస్ శ్రీమాన్ లు గెలుచుకున్నారు. సీనియర్స్ విభాగంలో 8, 9, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ప్రథమ బహుమతి కే రిషిత (బాల భారతి), ద్వితీయ బహుమతి కె శ్రీనిజ (రజోనెన్స్ కళాశాల), తృతీయ బహుమతి వి వెన్నెలలు గెలుపొందారు. ఇంటర్మీడియట్ సీనియర్స్ విభాగంలో విద్యార్థిని విద్యార్థులు ప్రథమ బహుమతి ఎస్ వల్లి వాగ్దేవి (శ్రీ చైతన్య ఇంటర్ సెకండ్),ద్వితీయ బహుమతి కె శ్రీనిధి (ఇంటర్ సెకండ్ నారాయణ కళాశాల),తృతీయ బహుమతి మోహిత కృష్ణ (ఇంటర్ సెకండ్ హార్వెస్ట్ కళాశాల) విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణనేతలుగా ప్రముఖ ప్రవచకులు కవయిత్రి వనం తేజశ్రీ,, ఎస్ చంద్రమోళి, వైదేహి, ఎం రమాదేవి, ఆర్ లక్షీ ్మ, సౌమ్యలు వ్యవహరించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో అతిథులుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ కె రెహనా బేగం, డాక్టర్ గోవింద క్రాంతి రణదేవ్, డాక్టర్ బి జ్వలిత, ప్రముఖ ప్రవచకులు కవయిత్రి వనం తేజశ్రీలు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత కంఠస్థ పారాయణ పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థినీలు విద్యార్థులు భవిష్యత్తులో చదువులో రాణిస్తూ మరిన్ని విజయాలు సాధించాలన్నారు. అనంతరం విజేతలకు ప్రథమ బహుమతిగా 1,116 రూపాయలు ద్వితీయ బహుమతి విజేతలకు ..816లు తృతీయ బహుమతి విజేతలకు 516 రూపాయల నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను, మెమెంటోలను, భగవద్గీత పుస్తకాలను అందజేశారు. అనంతరం న్యాయ నిర్నేతలను, అతిథులను శాలువాతో కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తీరు మారకపోతే కేసీఆర్ గతే పడుతుంది

**- ఖమ్మం రైతు దీక్షలో బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**ఖమ్మం, నవంబర్ 26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అన్నం పెట్టే రైతన్న ఆవేదనలో కూరుకుపోతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తూ కాలం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద బీజేపీ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షి గా ప్రమాణం చేసిన పాలకులు, నేడు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాబాసాహెబ్ ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తూ, రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. అన్నదాతల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని, గతంలో కేసీఆర్ సర్కార్ కూడా రైతులను మోసం చేసే కుప్పకూలిందని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పు చేస్తూ పతనానికి బాటలు వేసుకుంటోందని, రైతుల జోలికొస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా కేసీఆర్ గతే పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. వ్యవసాయ రంగానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా నిలుస్తోందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ కేంద్రంపై నిందలు వేస్తోందని కిసాన్



మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అడిగిన దానికంటే ఎక్కువగా, సుమారు 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు,పుల్లయ్య, వెంకట్, కిరణ్, వీరస్వామి, వెంకట నారాయణ, రాములు, గోపి , బాలకృష్ణ, రమేష్ గుప్తా, ప్రసాద్, సుబ్బారావు, చింతకాని రామారావు, భద్రం , కృష్ణ , నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు, చిలివేరి రమేష్, నున్నా రవి కుమార్, నాయుడు రాఘవరావు, గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్,పెరుమాళ్ళ విజయ రాజు, నరుకుల వెంకటేశ్వర్లు,మంద సరస్వతి, వీరెల్లి రాజేష్, కందుల శ్రీకృష్ణ, ఆర్ వి ఎస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్ట్‌లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 26, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్య విలువల 76 ఏళ్ల గౌరవ ప్రతీకగా హార్వెస్ట్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి. రవిమారుత్ మాట్లాడుతూ మన రాజ్యాంగం, మన దేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక పుస్తకం కాదు. భారత ప్రజల ఆశయాలు, విలువలు, హక్కులు, బాధ్యతలు. దేశ భవిష్యత్తు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను తెలుసుకోవటం ఎంత ముఖ్యమో, విధులను పాటించడం అంతే ముఖ్యం అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.పార్వతీ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## హక్కులను హరించే కుట్రను తిప్పికొట్టాలి

### - మణుగూరు ఏరియా అఖిల పక్ష సంఘాల జేఏసీ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26:



నరేంద్రమోడి సర్కార్ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేలా రూపొందించిన 4 లేబర్ కోడ్ చట్టాలను బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా అ ఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పెద్ద ఎత్తున జి యం ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అన్ని రంగాల్లో పని చేసే కార్మికుల హక్కులకు అత్యంత ప్రమాదకారంగా మారిన 4 లేబర్ కోడ్ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసమే 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తెచ్చిందన్నారు. కొత్త లేబర్ కోడ్ లు కార్మికుల హక్కులను హరించే కుట్రలో భాగమని ఐక్య పోరాటాలతో కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. కొత్త లేబర్ కోడ్ లను కార్మిక వర్గంతో పాటు కార్మిక సంఘాలు కూడా పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నా యని తెలిపారు. 4 లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా2020 నుంచి 2025 జూలై 09 వరకు కార్మిక వర్గం ఐక్యంగా ఏర్పడి దేశ వ్యాప్త సమ్మెలు, పోరాటాలు జరిగాయని అయిన కోట్లాది మంది కార్మికుల నిరసనలు కేంద్ర మోదీ సర్కార్ పరిగణలోకి తీసుకోకుండా కొత్త లేబర్ కోడ్ చట్టాలు తీసుకురావడం బాధాకరం వారు అన్నారు. నల్ల చట్టాలు వెనక్కి తీసుకునే వరకు పోరాటం ఆగేది లేదన్నారు. సమరశీలా పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండి మోదీ సర్కార్ కు గుణపాఠం చెప్పాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం మరుగురు ఏరియా జిఎంకు పలు డిమాండ్లతో కూడిన వినోద్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు న్యాయవాదికి న్యాయశ్రీ అవార్డు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26 :




ఏజెన్సీ ప్రాంత ప్రజలకు న్యాయసేవలు అందిస్తూ న్యాయవాద వృత్తిలో నిరంతరం కొనసాగుతున్న సీనియర్ న్యాయవాది బొమ్మ రామకోటయ్యకు ప్రతిష్ఠాత్మక న్యాయశ్రీ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో మెగా సిటీ నవకల వేదిక అండ్ ఆర్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 25న నేషనల్ లా డే పురస్కరించుకొని నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. న్యాయరంగంలో రామకోటయ్య చేసిన సేవలు, ముఖ్యంగా దూర ప్రాంతాల్లోని గిరిజనులకు చట్టపరమైన అవగాహన కల్పించడంలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని పరిశీలించి అవార్డుకు ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అవార్డు అందుకున్న సీనియర్ న్యాయవాది బొమ్మ రామకోటయ్యకు మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బుధవారం ప్రత్యేకంగా అభినందించిది శుభాకాంక్షలు తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన సదస్సు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26:

మణుగూరు లోని శ్రీవిద్య టెక్నో జూనియర్ కళాశాలలో బుధవారం బాల్య వివాహాల నిర్మూలన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలను నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని ఇలాంటి వివాహాలను ప్రోత్సహించే వారి పై చట్టా పరమైన కఠిన చర్యలు తప్పవని ఏఐడి సంస్థ ప్రతినిధి నాగుల జ్యోతి అన్నారు. జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన చట్టంపై సంస్థ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ముందు వరుసలో ఉంచాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు కృషి



చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య,మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, శ్రీ విద్యా టెక్నో కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్,మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ వో డాక్టర్ గౌరి ప్రసాద్, కానిస్టేబుల్ రూప్సి, మణుగూరు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ మేనేజర్ మధు, సీనియర్ అసిస్టెంట్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుని ధర్మం

### - మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26 :



నేషనల్ లా డేను పురస్కరించుకొని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి కోర్టు ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా వ్యవహరించిన రాజ్యాంగ రచన కమిటీ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న అంగీకరించుకున్న రోజు గౌరవార్ధమే నేషనల్ లా డేగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో ఆ రోజును గణతంత్ర దినోత్సవంగా ప్రకటించుకున్నామన్నారు. రాజ్యాంగంలో సమాన హక్కులు, స్వేచ్ఛలు, సామాజిక న్యాయం, కర్తవ్యాలు వంటి అంశాలు ప్రతి పౌరుని రక్షణ కోసం రూపొందించబడ్డాయని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, అందులోని విలువలను, బాధ్యతలను నిష్ఠగా పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ముఖ్యంగా న్యాయవాదులు ప్రజలకు మార్గదర్శకులుగా ఉంటారు కాబట్టి రాజ్యాంగ పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని మెజిస్ట్రేట్ సూచించారు. సమాజంలో చట్టపరమైన అవగాహన పెరిగితేనే న్యాయవ్యవస్థ బలోపేతం అవుతుందని, గ్రామీణ ప్రాంతాల వరకు న్యాయసేవలు చేరాలని ఆయన అభిప్రాయపడ్డారు. న్యాయం అందరికీ సులభంగా అందేలా వ్యవస్థ పనిచేయాలని కోరారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు సిఐ పాటి నాగబాబు, న్యాయవాదులు చిర్ర రవి, చిర్ర సరస్వతి, కందిమల్ల నరసింహారావు, పోశం భాస్కర్, బొమ్మ రామకోటయ్య, కుర్మ విజయరావు, సావిత్రి, నగేష్ కుమార్, శైలజ, సంధ్య లావణ్య, రామ్మోహన్ రావు, మధు, మేదరమెట్ల శ్రీనివాసరావు, గద్దల సాంబశివరావు, బి సునిత, నరసింహామూర్తి, కోర్టు సిబ్బంది మాధవరావు, సామ్రాజ్యం, ప్రసన్న, నాగేంద్ర కుమార్, కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకం

### - మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26:

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. అయన బుధవారం మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వంతో కూడుకున్నదని, కుల మత భేదాలకు అతీతంగా సోదరభావంతో మసలుకోవటం మన దేశ ప్రత్యేకత అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశ పురోభివృద్ధికి పాటు పడటానికి దిక్సూచి లా మన రాజ్యాంగం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా దేశ రాజ్యాంగ పరిరక్షణ కొరకు కట్టుబడి ఉంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ



కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్)సలగల రమేష్, డిజిఎం (ఫైనాన్స్) ఎం. అనురాధ , ఏరియా సర్వే అధికారి ఎల్. దయాకర్, పర్యావరణ అధికారి జె. శ్రీనివాస రావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారులు బాబుల్ రాజ్, కే. స్వప్న , సీనియర్ ఐటి ప్రోగ్రామర్ సాయిల సురేష్ , సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు, ఏరియా సిఎంఒఏఐ రిప్రెజెంటేటివ్ పి. రమేష్ , ఏఐటియూసి జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీరాజ శేఖర్, జిఎం కార్యాలయ మినిస్ట్రియల్ స్టాఫ్, జిఎం పీఏ రాంబాబు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల స్ఫూర్తితో గెలుపుకు కృషి చేయాలి

### - పొత్తు ధర్మంతో ఎన్నికలకు వెళ్తాం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26:

ప్రతి ఒక్కరు ప్రజా పోరాటాల స్ఫూర్తి తో పంచాయతీ ఎన్నికల్లో సీపీఐ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని , దీని కోసం కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. అయన బుధవారం సాయంత్రం మణుగూరులో సిపిఐ పినపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతనేని సురేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గం లో బలమైన క్యాడర్ కలిగిన పార్టీ సీపీఐ అని , ఈ నియోజకవర్గం అభివృద్ధి లో సిపిఐ పాత్ర. ఎనలేనిదని, ఎమ్మెల్యేలుగా, ఎంపీ లుగా, జడ్పిటీసీ, ఎంపీపీ లుగా గెలిచి నియోజకవర్గం అభివృద్ధిలో సిపిఐ కృషి ఉందని, పొత్తు ధర్మం తో ఎన్నికల




కు వెళ్తామని వారు అన్నారు. పోటీ చేసే సీట్లలో గెలవటానికి అందరూ కష్టపడి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీకుమారి, రేసు ఎల్లయ్య, కమటం వెంకటేశ్వరరావు, మువ్వా వెంకటేశ్వరరావు, దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, ఎడారి రమేష్ పతిపాటి నాగేశ్వరరావు, గద్దం మనోహర చారి, పేరాల శ్రీనివాస్, సబ్బా నాగేశ్వరరావు వాగబోయిన రమేష్, కామిశెట్టి రామారావు,వంగర సతీష్, అన్ని మండల బాధ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి పరీక్ష కేంద్రం ప్రారంభం

ఇల్లందు అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త:



పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కంటి పరీక్ష కేంద్రమైన శ్రీ వెంకటేశ్వర ఆప్టికల్ సంబంధించిన రెండవ బ్రాంచిని జగదాంబ సెంటర్లో బుధవారం జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా పేదలకు



పాటు అన్ని వర్గాలకు చెందిన వారికి కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గంధం వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఇప్పటికే కొత్త బస్టాండ్ సమీపంలో శ్రీ వెంకటేశ్వర ఆప్టికల్ కొనసాగుతుందని నేడు మరో కేంద్రం ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు.

## ఘనంగా రాజ్యాంగ వేడుకలు

ఇల్లందు అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త:

ఇల్లందు ఏరియాలో రాజ్యాంగ దినోత్సవం2025 భారత ప్రభుత్వ ఆదేశానుసారం బుధవారంన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయం నందు రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా జిఎం వి.కృష్ణయ్య మాట్లాడుతూ 26.11.2015 నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజున రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవటం ఆనవాయితీ గా వస్తుంది అని భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది 26.01.1950 అయినా రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది 26.11.1949 అని తెలిపారు. ఈ యొక్క రాజ్యాంగ ఫలాలను భారత పౌరులమయిన మన అందరమూ స్వేచ్ఛగా పొందుతూతున్నామని, ప్రతి ఒక్కరు ఉత్తమ పౌరులుగా జీవించాలని అన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం ప్రతిజ్ఞ చేసినారు. ఈ



కార్యక్రమములో ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారాం, డిజియం (సివిల్)రవి కుమార్, డీజీఎం(ఫ్ ఏ) నాగలక్ష్మి శ్రీ, గుర్తింపు సంఘం బ్రాంచ్ నుంచి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగబద్ధమైన విలువలను పాటించాలి

ఇల్లందు, నవంబర్ 26, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సింగరేణి గ్రౌండ్‌లో వాకర్స్ క్లబ్, సింగరేణి జిఎం వి కృష్ణయ్య ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు సీఎం వీ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు దంతాల ఆనంద్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ సత్వర న్యాయం, సమానత్వం, స్వాతంత్రం వంటి రాజ్యాంగబద్ధమైన మౌలిక విలువలను పాటిస్తూ జీవించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన హక్కులు మాత్రమే కాక, విధులనూ గుర్తించి దేశాభివృద్ధి పట్ల ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరాన్ని వివరించారు. రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన సుదూర దృష్టి, సమానత్వంపై నమ్మకం దేశ ప్రగతికి



మార్గదర్శకమని వ్యాఖ్యానించారు. అనంతరం దంతాల ఆనంద్ ని వాకర్స్ క్లబ్ సభ్యులు మెమొంటో అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, గాయత్రి పరివార్ సభ్యులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలి: టియుసిఐ

### - రేపు కొత్తగూడెంలో జరుగు శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

ఇల్లందు అర్బన్, నవంబర్ 26, ప్రభాతవార్త:

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీయూసీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు, బేస్తవారం కొత్తగూడెం ఉర్దూఘర్లో జరుగుతాయని, జిల్లా కార్మికవర్గం ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని, సింగరేణి జై కే సివిల్ మున్సిపల్, గ్రామపంచాయతీ, కార్మికుల వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకొచ్చి, కార్మికుల 8 గంటల పని తో పాటు సోషల్ సెక్యూరిటీ కార్మికులకు సామాజిక భద్రత లేకుంటా చేసిందన్నారు. ఇన్ఫోసిస్ నారాయణ ఎల్ అండ్ టి సుబ్రహ్మణ్యం కార్మిక



లేబర్ కోడ్స్ గెజిట్ ముద్రణ గొప్పవని సిగ్గుగా మాట్లాడుతున్నారు. నైట్ షిఫ్ట్ లలో మహిళా కార్మికులు కూడా పనిచేయాలని లేబర్ కోడ్స్ లో పొందుపరిచారన్నారుసమ్మె నోటీస్ ఇవ్వాలంటే రెండు నెలలు ముందు ఇవ్వాలని చేయడం సిగ్గుచేటు అన్నారు కార్మికుల హక్కులను తొలగించి తొలగించే అధికారాన్ని యాజమాన్యాల చేతికి మోడీ ప్రభుత్వం ఆనంద పడుతుందని అన్నారు. కార్మిక వర్గం గెజిట్స్ ముద్రణ పై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ నాయకులు గోపి తరుణ్ జమున గంగ రాజేశ్వరి మంజు ప్రణయ్ సైదా రఫీ రాజేష్ రాజమ్మ స్వప్న అక్బర్ పుష్ప మదువాని రెడ్డి మహేష్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఆవశ్యకతను తెలుసుకోవాలి

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్

కొత్తగూడెం లీగల్, నవంబర్ 26 ప్రభాతవార్త:

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కొత్తగూడెం ఆధ్వర్యంలో కూలీలైన్, కొత్తగూడెంలో న్యాయ చైతన్య కార్యక్రమంను బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అందించిన హక్కులు, ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. న్యాయ సహాయం ప్రతి ఒక్కరి హక్కు అని తెలిపారు. రాజ్యాంగంలోని అధికరణం 39(ఎ) ప్రకారం



పేదరికంతో లేదా ఇతర కారణం వల్ల ఏ ఒక్క పౌరుడు న్యాయం పొందకుండా ఉండకూడదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచిత న్యాయ సహాయంను పొందచ్చుని అందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరిత్య నేరమని వాటిని రూపుమాపెందుకు అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, కాలనీ, గ్రామ పెద్దలు కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ గోపికృష్ణ, రఘురామాచారి, సఖి అడ్మిన్ సుబ్బశ్రీ, పారా లీగల్ వాలంటీర్స్ రాజమణి, భారతి, భాగ్యలక్ష్మి శ్రీ, జ్యోతి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఇన్స్పైర్ అవార్డులో మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ

ఇల్లందు, నవంబర్ 26, ప్రభాతవార్త:



కొత్తగూడెంలోని సెయింట్ మేరీస్ హై స్కూల్ లో జరిగిన సైన్స్ ఇన్స్పైర్ అవార్డ్స్ యంఏఎన్ఏకె 202425 ఎగ్జిబిషన్ లో నెంబర్ 2 బస్తి మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ బి రామకృష్ణ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సైన్స్ ఇన్స్పైర్ అవార్డ్స్ యంఏఎన్ఏకె 202425 ఎగ్జిబిషన్ లో ఆరవ తరగతి విద్యార్థి సాయి కుషి కోరి, ఏడవ తరగతి విద్యార్థులు శశాంక్, వికాస్ లు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్‌లో ఇల్లందు విద్యార్థి ప్రతిభ

ఇల్లందు, నవంబర్ 26 ప్రభాతవార్త:



రాష్ట్రస్థాయి అండర్19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ పోటీల్లో ఇల్లందు మైనారిటీ పాఠశాల విద్యార్థి ఎస్.కె. షాహిద్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా జట్టు మూడవ స్థానాన్ని సాధించింది. జట్టులో సభ్యుడైన ఎస్.కె. షాహిద్ తన అద్భుత ప్రదర్శనతో జట్టు విజయానికి కీలకంగా మారాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ సమానంగా రాణించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ విజయంపై ఉమ్మడి జిల్లాల ఆర్.ఎల్.సి అరుణకుమారి, విజిలెన్స్ అధికారి సీతారాములు, ప్రిన్సిపల్ హుస్సేన్, పీ.డి. నజీముద్దీన్ సైదులు, అశోక్, సాదిక్, ప్రసాద్, ఉషారాణి, రజిని, శిరీష తదితరులు షాహిద్‌ను అభినందించారు.

## అద్విక్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన హరిప్రియ నాయక్ దంపతులు

ఇల్లందు అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త: ఇల్లందు మండల బీఆర్ఎస్ నాయకుడు ఇర్పా కాంతారావు మనవడు చిన్నారి అద్విక్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ జె.కె. శీను, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్రావు, చీమ రవికుమార్, భానోత్ కిషన్ నాయక్, దేరంగుల పోశం, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కూటమితో కాంగ్రెస్ కు చెక్

### బిఆర్ఎస్ నేత వినూత్న ప్రయోగం

**దమ్మపేట రూరల్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**
దమ్మపేట పంచాయితీ ఎన్నికలలో కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలతో జట్టు కట్టి కాంగ్రెస్ పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో షాక్ ఇవ్వటానికి బిఆర్ఎస్ ప్రముఖ నాయకుడు చేసిన ప్రయత్నం సఫలమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థి ఎంపిక చేయటానికి తలలు పట్టుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి ప్రయోగం ప్రచారంలోకి వచ్చిన దగ్గరనుంచి హఠాత్ పరిణామం మింగుడు పడడం లేదు. దీనితో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిని ఎంపిక చేయటానికి తలలు పట్టుకుంటున్నారు. దమ్మపేటకు చెందిన ప్రముఖ బిఆర్ఎస్ నేత ఆర్యవైశ్య సమాజా వర్గానికి చెందిన ప్రముఖుడకు, తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక నాయకునికి గతంలో పచ్చగడ్డి వేస్తే బగ్గుమనేది. సదరు నేత బిఆర్ఎస్ నేతపై పంచాయతీ లో అవినీతి, అక్రమాలకు పాటుపడ్డాడు అంటూ తిరుగులేని పోరాటం చేశారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రుడు, శాశ్వత శత్రువు ఉండదు అన్న చందంగా వారి ఇరువురు పంచాయతీ ఎన్నికల్లో యుగళగీతం ఆలపిస్తుండడంతో ప్రజలు ఒక్కసారిగా సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తే అధికార కాంగ్రెస్ పార్టీని ఢీకొట్టడం సవాల్ తో కూడుకున్న పనిగా గ్రహించిన సదరు బిఆర్ఎస్ నేత కూటమి నేతలతో చర్చలు జరిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మద్దతు పలికిన తమకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకరించడం లేదని ఆగ్రహంతో ఉన్న కూటమి నాయకులకు అంది వచ్చిన అవకాశం లా పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. దమ్మపేట పంచాయితీ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు గెలుపు, ఓటములను శాసించే స్థాయిలో బలమైన నెట్వర్క్ ఉంది. మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాల ప్రభావం స్థానిక ఎన్నికల్లో ప్రతిబింబించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ లోని ప్రముఖ తుమ్మల వర్గం సైతం ఎమ్మెల్యే తమను చిన్నచూపు చూస్తున్నారని అసంతృప్తిగా ఉంది. ఈ నేపథ్యంలో కూటమి పార్టీలతో జట్టు కట్టి బిఆర్ఎస్ నేత ప్రయోగం సఫలం అయ్యే పరిస్థితి ఉందని దమ్మపేటలో ప్రచారం సాగుతుంది. ఎటు వచ్చి పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గుర్తులతో కాకా స్వతంత్రంగా పోటీ చేసే అవకాశం ఈ ప్రయోగానికి మరింత బలం చేకూరుతుంది. కూటమి పార్టీలతో బిఆర్ఎస్ నేతకు సఖ్యత ఏర్పాటులో కొంతమంది మీడియా మిత్రుల పాత్ర ఉన్నట్లు సమాచారం.

## పంచాయతీ ఎన్నికలలో సిపిఎం పోటీ

**దమ్మపేట రూరల్, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**
దమ్మపేట పంచాయితీ ఎన్నికలలో, సర్పంచ్, 14 వార్డులలో పోటీ చేస్తామని బుధవారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి



శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల ప్రకారం కాంగ్రెస్, బిజెపి పార్టీలతో ఎటువంటి పొత్తులు ఉండవని మిగతా పార్టీలు కలిసి వస్తే ఆలోచించుతామని లేదా ఒంటరిగా అయిన అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో దమ్మపేట శాఖ మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీ నారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి కొప్పుల శ్రీనివాసరావు, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, మురహరి రఘు, శీలం శ్రీనివాసరావు లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక ఓఇఆర్ 20.01 ఫార్ములా

**దమ్మపేట, నవంబర్ 26 (ప్రభాతవార్త):**
ఆయిల్ ఇయర్ ఫార్ములా 2025!!26 సంవత్సరానికి గాను అత్యధిక ఓఇఆర్ 20.01 ఫార్ములాను నిర్ణయిస్తూ బుధవారం అధికారులు జారీ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి



సురేంద్రమోహన్ ఐఎఎస్, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాష ఐఎఎస్, టిజి ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, ప్రైవేట్ ఫ్యాక్టరీస్, రైతు సంఘ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్‌ల ఆధ్వర్యంలో అత్యధిక ఓఇఆర్ ఫార్ములాను నిర్ణయిస్తూ జీవో విడుదల చేశారు. అత్యధిక ఓఇఆర్ ఫార్ములా ఫిక్స్ చేయడం పట్ల పామాయిల్ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.


## స్థానిక సంస్థల ఎన్నికలపై నేడు ఎమ్మెల్యే సమీక్ష సమావేశాలు

**అశ్వారావుపేట రూరల్/ దమ్మపేట, (ప్రభాతవార్త):**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నేడు అనగా గురువారం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇంచార్జి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా ఉద యం 10గంటలకు చంద్రుగొం డలోని ఎస్ఆర్ గార్డెన్‌లో, 12గంటలకు అన్నపురెడ్డిపల్లి పంచాయతీ కార్యా లయం వద్ద, 2గంటలకు ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, 4 గంటలకు అశ్వారావుపేట ఎమ్మెల్యే కార్యాలయంలో, సాయంత్రం 6గంట లకు గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎన్నికల సమీక్ష సమావేశాలు జరుగుతాయని తెలిపారు. కావున కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు శ్రేణులు అందరూ పాల్గొనాలని కోరారు.



## నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 (ప్రభాతవార్త):**
ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసిన విజయం సాధించిన నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న విశ్వాసంతోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని జారె అన్నారు.






## పురపాలక కమీషనర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సార్ బి నాగరాజు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు ను



ఘనంగా నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరి హక్కు అని ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛ స్వాతంత్రయాలతో జీవించే హక్కును ఈ రాజ్యాంగం మనకు కల్పించిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా న్యాయబద్ధంగా భారతదేశంలో జీవించేందుకు సర్వహక్కులు పొందేందుకు రాజ్యాంగం తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్నివార్డుల్లో సిపిఎం పోటీ

**దమ్మపేట, నవంబర్ 26 (ప్రభాతవార్త):**
రెండవ విడత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ దమ్మపేటపంచాయతీలోని సర్పంచ్‌తో పాటు 14 వార్డులలో పోటీచేయనున్నట్లు తెలిపారు. బుధవారం పట్టణ శాఖ సమావేశం నిర్వహించి పంచాయతీ ఎన్నికలపై పలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల ఆదేశాల ప్రకారం కాంగ్రెస్, బిజెపిలతో ఎటువంటి



పొత్తులు ఉండవని, మిగతా పార్టీలు కలిస్తే ఆలోచిస్తామని అన్నారు. లేకపోతే ఒంటరిగా అయినా అన్ని స్థానాల్లో పోటీచేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు దొడ్డ లక్ష్మీ నారాయణ, చామర్తి సాయి ప్రసాద్ శాస్త్రి, కొప్పుల శ్రీనివాసరావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సుంకాలు తగ్గించడంతో రోడ్డున పడుతున్న కష్టజీవులు

**దమ్మపేట, నవంబర్ 26 (ప్రభాతవార్త):**
కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ వ్యవసాయ రంగంలోకి దిగుమతి సుంకాలను తగ్గించి వేస్తుందని ఫలితంగా కార్మిక కర్షక కష్టజీవులు రోడ్డున పడుతున్నారని కార్మిక సంఘాల నాయకులు మురారి రఘు, ధర్మ, వీరబాబు రైతు సంఘం నాయకులు దొడ్డ లక్ష్మీ నారాయణ, సత్యనారాయణలు పేర్కొన్నారు. దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం మండలపల్లి సుందరయ్య భవన్‌లో కార్మిక కర్షకులపై మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య సదస్సు నిర్వహించారు. మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో నాయకులు మాట్లాడుతూ పారిశ్రామిక రంగం వ్యవసాయ రంగాలలో బహుళ జాతి కంపెనీలకు స్వేచ్ఛ ఇవ్వాలని కఠినంగా ఉన్న చట్టాలను సవరించాలని మోడీ ప్రభుత్వంపై నాలుగు లేబర్ కోడ్‌లను అప్రజాస్వామికంగా మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. లేబర్ సంస్కరణల పేరుతో దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాన్ని బలహీనపరచడానికి దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం అనగదొక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఈశ్వరమ్మ, తిరుపతమ్మ, శీను, రాణి, శ్రీదేవి, జ్యోతి, రామకృష్ణ, సంజీవరావు తదితరులుపాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సుంకవల్లి

**అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 26 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని నారాయణపురం విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆత్మకమిటీ చెర్మన్ సుంకవల్లి వీరభద్రం ప్రారంభించారు. బుధవారం పాల్గొన్న ఆయన రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ రైతులు దళారులచేత మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నిర్మల పుల్లారావు, డిసిఎంఎస్ ప్రేమ్‌కుమార్, ఎఆర్ రాజశేఖర్ రెడ్డి, సివిల్ సప్లై డిటి ప్రభాకర్, సంఘ సిఇఓ, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణాలు సరే......... బిల్లు లేవి?

## పెరిగిన ఇంటి నిర్మాణ వస్తువుల ధరలు

## అప్పులు తెచ్చి కట్టుకుంటున్న వైనం

## సకాలంలో అందని బిల్లులు

## ఆవేదన చెందుతున్న లబ్ధిదారులు

*వైరా రూరల్ నవంబర్ 27 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదోడికి గూడు కల్పించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది సొంత జాగా ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇళ్లను కేటాయించింది ఒక్కొక్క ఇంటికి రూ5 లక్షలు విడతల వారీగా లబ్ధిదారుడికి ఖాతాలో జమ చేస్తుంది. దీంతో ఇల్లులు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులకు పూనుకున్నారు కానీ పనులను మొదలు పెట్టాలంటే చేతి నుంచి కొంత నగదు అప్పుచేసి మరి ఇల్లులు కట్టుకుంటున్నారు అటో ఇటో బేస్ మట్టం స్లాబ్ దశలకు చేరుకున్న ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో పడకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక లబ్ధిదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. విడతలవారీగా బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఐదు లక్షలు నగదును విడతల వారీగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమచేస్తుంది. బేస్ మట్టం భీములు ముగిసిన తర్వాత తొలి దశ బిల్లు లక్ష స్లాబ్ దశకు చేరితే రెండు లక్షలు స్లాబ్ ముగిసిన తర్వాత గతంలో రెండు లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రస్తుతం 1.40 లక్షల మాత్రమే వేస్తున్నారు. మిగిలిన నగదును ఉపాధి హామీ పథకం ద్వారా ఇల్లు పూర్తి అయిన తర్వాత గృహప్రవేశన్నాడు చెల్లించే రూ లక్ష నగదుకు రూ 60 వేలు జోడించి జమ చేస్తామని అధికారులు చెబుతున్నట్లు లబ్ధిదారులు తెలుపుతున్నారు ఇదంతా బాగానే ఉన్నప్పటికీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో బిల్లులు సకాలంలో జమ కావడం లేదు. అధికారులు ఆన్లైన్ చేసే క్రమంలో పేరు తప్పుగా అప్లోడ్ చేసిన బిల్లులు పడటం లేదు ఇదేంటి అని ప్రశ్నిస్తే పేరు తప్పు పడింది రెండో విడత లో వస్తాయంటూ మాట దాటిస్తున్నారంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం ప్రపోజల్ చేసి పంపిన తర్వాత 25 రోజుల వ్యవధిలో పడాల్సి నప్పటికీ గడువు దాటిన బిల్లును పడటం లేదని కలత చెందుతున్నారు.

వైరా నియోజకవర్గానికి మొత్తం 3,500 ఇళ్ల మంజూరు కాగా అందులో వైరా మున్సిపాలిటీకి 400 ఇందిరమ్మ ఇళ్ళను వైరా రూరల్ మండలానికి 594 ఇల్లులు మంజూరయ్యాయి మున్సిపాలిటీ రూరల్ మండలం లోని ఇప్పటికే 60 శాతం ఇల్లులు బేస్ మట్టం పూర్తి చేసుకోగా మరో 40 శాతం స్లాబ్ దశకు చేరువలో ఉన్నట్లు అధికారులు ధ్రువీకరించారు.

పెరిగిన ధరలు గతంలో గోదావరి ఇసుక టన్ను రూ 1.200 నుంచి1.400 వరకు ఉంటే ప్రస్తుతం రూ2.200 నుంచి2.600 వరకు నడుస్తుంది అలాగే కంకర గతంలో రూ 600 ఉండగా ప్రస్తుతం1.000 వరకు ధర పలుకుతుందని మండలంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు చెబుతున్నారు. ఇవే కాకుండా కంకర ఇటుక సిమెంటు బిల్లలు సిమెంటు ఇనప చువ్వలు ధరలు పెరగడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు ఇంకా సుతారి కూలీలు సెంట్రింగ్ అంటూ ధరలు అమాంతం పెంచడంతో లబ్ధిదారులు ఇల్లు కట్టాలో లేదో అర్థం కాక అయోమయంలో పడుతున్నారు ప్రభుత్వం కూపన్ పేరుతో సమీపంలోని వాగుల నుంచి ఇసుకను రవాణా చేసుకోమని ఆదేశాలు జారీ చేసిన నాణ్యత కారణంగా గోదావరి ఇసుక వైపే మొగ్గు చూపుతున్నారు . ఇదే అదునుగా భావించిన బ్రోకర్లు ఇసుకదారులను అమాంతం పెంచేశారు





## చింత నిప్పు సుధాకర్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన పొంగులేటి

*వైరా టౌన్ నవంబర్ 27 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా మున్సిపాలిటీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురామరెడ్డి,వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరామర్శించారు వైరా మున్సిపాలిటీలోని ఆరో వార్డులో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత నిప్పు సుధాకర్ రావు ఇటీవల అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు అదేవిధంగా పోలా శ్రీనివాసరావు మాతృమూర్తి జయలక్ష్మి ఇటీవల మృతి చెందారు శ్రీనివాసరావు కుటుంబసభ్యులనుపరామర్శించారు.వైరా పట్టణంలోని పలు పార్టీ కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి పార్టీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జైపాల్, కాంగ్రెస్ నాయకులు ధర్నా రాజశేఖర్ , మిట్టపల్లి నాగి , బిడికి రత్నం, పోల శీను , కట్ల నాగ రాజు, మచ్చ రామారావు వీరంశెట్టి సీతారాములు, జాలాది రామకృష్ణ, రేచర్ల సత్యం, అయిలూరి మోహన్ రెడ్డి , మండల నాయకులు పాల్గొన్నారు



## సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

### పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఏపూరి లతా

*దేవికామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

సీపీఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే బహిరంగ సభను జయ ప్రదం చేయాలని పార్టీ మండల కార్యద ర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు,జిల్లా కార్య దర్శివర్గ సభ్యురాలు ఏపూరి లతా దేవి పిలుపునిచ్చారు.బుధవారం కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో వారు ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం చేపట్టారు.ప్రజాపక్షమే సిపిఐ పార్టీ ప్రధాన లక్ష్యం అన్నారు.ఎన్నికల్లో ఓడిన గెలిచిన ప్రజల పక్షాన నిలిచి పోరాడేది సిపిఐ పార్టీ మాత్రమేనన్నారు.పంచాయతీ ఎన్ని కల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు,పుచ్చకాయల కోటయ్య,బండి శ్రీను, సిరిపురపు ప్రభాకర్ రావు,సతకోటి సత్య నారాయణ,వంకాయలపాటి ప్రసాద్, రైతులు ఎడ్లపల్లి శేషగిరిరావు,గొడవర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.






## కాలానికి అనుగుణంగా వచ్చే మార్పులపై ఆడపిల్లలు అవగాహన కలిగి ఉండాలి

### టేకుల తండా పాఠశాలలో చిన్నారి కార్యక్రమంలో

### డాక్టర్ జి.తనీషా

*కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం టేకుల తండా ప్రభు త్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను తాళ్ల గూడెం పల్లె దవాఖాన డాక్టర్ జి.తనీషా, వైద్య సిబ్బంది బుధవారం సందర్శించా రు.ఈ సందర్భంగా చిన్నారి కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు,అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తలు,ధూమపానం,మద్యపానం, ఆడపిల్లలలో కాలానుగుణంగా వచ్చే మార్పులు,1098 డయల్ నెంబర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు టి.వీరన్న,ఉపాధ్యాయులు సపావ ట్ కిషన్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కేజీబీవీలో విద్యార్థుల చే ప్రతిజ్ఞ

*కారేపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త.*

భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లి లో గల కేజీబీవీ విద్యాలయందు బుధవారంప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూకుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత ంా జా ్య ం గ ం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చే యా ల న్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విజయలక్ష్మి స్వాతి కవిత షహీన్ సుల్తానా విజయ మమత కృష్ణవేణి వసంత తదితరులు





## వేంసూర్‌లో గ్రామ సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు...

**వేంసూర్, నవంబర్ 26, (ప్రభాతవార్త):**

ప్రభుత్వం రాష్ట్రంలో ముందుగా గ్రామపంచాయతీ లకు ఎన్నికల ను నిర్వహించాలని తలపెట్టడంతో వేంసూర్ మండలంలో 26 గ్రామపంచాయతీలకు సర్పంచుల రిజర్వేషన్లు వార్డుల రిజర్వేషన్లను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ విడుదల చేశారు. వీటిలో అడసర్లపాడు, భీమవరం బీసీ జనరల్ గా కేటాయించారు. అమ్మపాలెం, చౌడవరం బీసీ మహిళకు కేటాయించారు, బీరపల్లి, భరిణిపాడు, లచ్చన్నగూడెం, మర్లపాడు ఎస్సీ జనరల్ కు కేటాయించారు, చిన్న మల్లెల, కల్లూరుగూడెం, కుంచపర్తి, కేజీ మల్లెల, దిద్దుపూడి, పల్లెవాడ జనరల్ మహిళలకు కేటాయించారు, జయలక్ష్మి పురం, కందుకూరు,



లింగపాలెం, ముద్దులగూడెం, శంభుని గూడెం, వేంసూర్, వైయస్ బంజరలను జనరల్ గా కేటాయించారు, రామన్నపాలెం, రాయుడుపాలెం, వెంకటాపురం, గ్రామాలను ఎస్సీ మహిళకు కేటాయించారు. చౌడవరం తండాను ఎస్టీ మహిళకు, ఎర్రగుంటపాడు ఎస్టీ జనరల్ గా కేటాయించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన సదస్సు

**- కార్యక్రమంలో కల్లూరు ఎస్సై జి. హరిత**

**కల్లూరు, నవంబర్ 26 ప్రభాతవార్త:**

కల్లూరు మండలం లో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కల్లూరు ఎస్సై జి. హరిత అవగాహన సదస్సు కల్పించారు. లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాలలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమై 17 వ తారీకు జరిగే పంచాయితీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లకు పాల్పడకుడదని, పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అని అన్నారు. ముఖ్యంగా యువత అవాంఛనీయమైన గొడవలకు వివాదములకు దూరంగా ఉండాలి అన్నారు. ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు తలదూర్చిన తన అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు ఎన్నికల సమయంలో జరిగితే వారిపై రౌడీ షీటర్ బుక్ చేస్తామని పార్టీ నాయకుల సమక్షంలో తెలియజేశారు. గ్రామాలలో అల్లర్లు గొడవలు చేసే వారు ఎవరు అయినా ఉంటే రహస్యంగా వారి పేర్లు తెలియజేయాలని, ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పోలీస్ అధికారి నియమించటం జరిగింది. మీరు మాకు సహకరించండి మీకు మేము



సహకరిస్తాం తెలియజేశారు.




## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి...

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఐ డి ఓ సి సమావేశ మందిరం నుండి బుధవారం డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ



దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిప్యూటీ కలెక్టర్ మురళి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిపిఒ సుధీర్, అనూష, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

మండల కేంద్రం చంద్రుగొండలోని ప్రతిభ విద్యాలయంలో బుధవారం రాత్రి భారత రాజ్యాంగ దినోత్సవ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్సై శివరామకృష్ణ మాట్లాడుతూ స్వతంత్రం సాధించటంతో పాటు రాజ్యాంగ రూపకల్పన జరిగిన ఉదంతాలను వివరించినారు విభిన్న కులాలు. మతాలను ఆవశ్యకత ను తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్ ఎండి కాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ నాయక్ మాజీ జడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ రుక్మిణి మైనార్టీ నాయకులు ఎండి యాకుబ్ అలీ వారాధి



సత్యనారాయణ శ్రీను కడియాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు




## నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా దద్దరిల్లిన సింగరేణి...

**- సత్తుపల్లి జి.ఎం కార్యాలయం ముందు ధర్నా...**

**- జి.ఎంకు వినతిపత్రం ఇచ్చిన ఐక్య కార్మిక సంఘాల నాయకులు...**

**సత్తుపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త:**




కార్మిక భద్రతా చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చిన కేంద్ర నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ ఐక్యకార్మికసంఘాలుఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూబుధవారం ధర్నా నిర్వహించడంతోసింగరేణి దద్దరిల్లింది. కార్మికుల హక్కులను రక్షించేందుకు రూపుదిద్దుకున్న అనేక కార్మిక చట్టాలను చెల్లాచెదురుగా చేసి , వాటిని నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వాటి అమలును వెంటనే రద్దు చేయాలని జే.ఏ.సి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ డిమాండ్ చేస్తూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జే.ఏ.సీ కార్మిక సంఘాల నాయకులు , ఉద్యోగుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా , రద్దు చేయాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. సత్తుపల్లి కార్మిక నాయకులుమాట్లాడుతూ...కార్మికులను తక్కువ జీతాలతో, హక్కులు లేని వాతావరణంలో కట్టుబానిస కార్మికులుగా మార్చేందుకు కార్పొరేట్ ప్రోత్సాహంతో కేంద్ర ప్రభుత్వం 29 కార్మికుల భద్రత చట్టాలను మార్చిందని తీవ్రంగా విమర్శించారు. నాలుగు కోడ్స్ లో ఉన్న మార్పులు కార్మిక భద్రత , జీతభత్యాలు , కార్మిక హక్కులు , యూనియన్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో కీలకమైన కార్మిక వర్గాన్ని బలహీనపరచే ఈ నిర్ణయం వెంటనే రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతికుమార్ , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , సిఐటియు ప్రతినిధి కార్తీక్ , ఐఎన్టీయూసీ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ , నాగేశ్వరరావు , మురళి, కోటి , బాజీ, ఏఐటీయూసీ నాయకులు భరణి , నరసింహారావు , ప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కల్లూరు విద్యుత్ శాఖ ఏఈగా మహేంద్ర

**కల్లూరు, నవంబర్ 26 (ప్రభాత వార్త):** కల్లూరు విద్యుత్ శాఖ అధికారిగా మహేంద్ర బుధవారం పదవి బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఏ ఈ గా పనిచేసిన వెంకట్ బదిలీ అయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన మహేంద్ర కు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు...

## తహసీల్దార్ రాంప్రసాద్

## రెండు ఎకరాల ప్రభుత్వ భూమి స్వాదీనం చేసుకున్న అధికారులు...



ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఖమ్మంరూరల్‌తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు.మండలంలోని ఏదులాపురం పరిధిలోని సర్వే నంబర్ 136 లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని బుధవారం స్వాధీనం చేసుకుని బోర్డు ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా తహసీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ... .136 సర్వే నంబర్ లో సుమారు 9 ఎకరాల ప్రభుత్వ భూమి కలదని అందులో రెండు ఎకరాలు సాగు చేసుకునేందుకు గత కొన్నేండ్ల క్రితం పేదలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు.సుమారు 7 ఎకరాల ప్రభుత్వ భూమిని మిషన్ భగీరథకు కేటాయించారన్నారు.మిగిలిన రెండు ఎకరాలలో ఎలాంటి సాగు చేయకపోవడంతోప్రభుత్వ అవసరాలను గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్టి ప్రభుభ్వూమిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఇట్టి భూములను ప్రభుత్వం,ప్రజా అవసరాలకు వినియోగించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వ భూములలో ఎలాంటి ఆక్రమణలు జరిగినా వారిపై చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూమిని స్వాధీనం చేసుకునే సమయమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు కేవీవీ ప్రసాద్,క్రాంతి,జీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కస్నా తండలో బీసీలపై వివక్ష... సీపీఎం

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

మండలంలోని కస్నాతండా గ్రామంలో 1200 ఓట్లుకు ఎనిమిది వార్డులు కలవని ఎనిమిది వార్డుల్లో నాలుగు వార్డులు జనరల్ కు,నాలుగు వార్డులు ఎస్టీలకు కేటాయించడం జరిగిందని సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు



భూక్య నాగేశ్వరరావు అన్నారు.గ్రామంలో సుమారు 400 మంది బీసీ ఓటర్లు ఉన్నారని,400 మంది బీసీలు ఉన్న కనీసం జనాభా ప్రాతిపదికన రెండు వార్డులు కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా అధికారులు పున:పరిశీలన చేసి బీసీలకు జనాభా ప్రాతిపదికన వార్డులు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో బీసీలందరినీ ఐక్యం చేసి మండల పరిషత్ కార్యాలయము ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఊరుబండి చంద్రయ్య, అవిరేణి నాగరాజు,నాగుబండి రవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించండి...

## సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రజలను కోరారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో సీపీఎం మండల నాయకులు కొండం కరుణాకర్ అధ్యక్షతన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ... నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేటి పెట్టుబడుదారి సమాజంలో డబ్బుతో ఓట్లు కొనవచ్చని వ్యాపారస్తులు,పారిశ్రామికవేత్తలు రాత్రికి, రాత్రే రాజకీయాల్లోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే కనిపించే పార్టీలను,అభ్యర్థులను ప్రజలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, మండల నాయకులు పొన్నెకంటి సంగయ్య,నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేశ్వరరావు, పెరుమళ్ళపల్లి మోహన్ రావు, భూక్య నాగేశ్వరరావు,అర్వపల్లి శ్రీను,చావా నాగేశ్వరరావు,పొన్నం వెంకటరమణ,వట్టికోట నరేష్,కారుమంచి గురవయ్య,వరగాని మోహన్ రావు,లాల్ బాబు,మందాటి కృష్ణారెడ్డి,వల్లూరి సీతారామరెడ్డి,పొన్నం భాస్కర్,కొప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆజాద్ విద్యాసంస్థల ఔదార్యం.

**.బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన సైదులు మాస్టార్ కుటుంబానికి ఆసరా..**

**నాలుగు నెలల క్రితమే సైదులు మాస్టారు భార్య క్యాన్సర్ తో మృతి**

**భార్య, భర్త అకాల మరణం చెందడంతో అనాథ అయిన కూతురు**

**అనాథగా మారిన బాలిక అభ్యున్నతి కోసం ఆజాద్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం**

కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండల కేంద్రంలోని ఆజాద్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఔదార్యం చాటుకున్నారు. ఆజాద్ విద్యాలయంలో ఇంగ్లీష్ బోధించే ఉపాధ్యాయుడు షేక్ సైదులు ఇటీవల కాలంలో ఆకస్మిక మరణం చెందారు. సైదులు మాస్టార్ భార్య కూడా ఇటీవల క్యాన్సర్ వ్యాధితో మరణించింది. దీంతో వారి ఒక్కగానొక్క కూతురు అనాథగా మారింది. తల్లిదండ్రులను కోల్పోయిన బాలిక అభ్యున్నతికోసం పాఠశాల యాజమాన్యం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విరాళాలు సేకరించి సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గత 30సంవత్సరాలుగా ఇంగ్లీష్ బోధిస్తున్న సైదులు మాస్టార్ అకస్మాత్తుగా మరణించడంతో ఆయన ఒక్కగానొక్క కూతురు అనాథగా మారింది. ఎన్నో ఆశలు పెట్టుకుని తన కూతురుని ఉన్నతచదువులు చదివించాలనే సైదులు మాస్టార్ ఆశయం మధ్యలోనే కూలిపోవడంతో ఆజాద్ విద్యాసంస్థల చైర్మన్, అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానీ మాస్టార్, విద్యాసంస్థల అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ లు ప్రత్యేక చొరవతో తల్లితండ్రులను కోల్పోయిన బాలిక కోసం కూసుమంచి బ్రాంచ్ విద్యాసంస్థలో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సహకారంతో లక్షరూపాయలు సేకరించి బుధవారం అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ కూతురు జన్మదినం సందర్భంగా సైదులు మాస్టార్ కూతురుకి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో సుధీర్ఘకాలంగా ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన సైదులు మాస్టార్ తన కూతురు భవిష్యత్తు కోసం అనేక సార్లు ఎంతో ఉన్నతంగా, ప్రయోజకురాలిగా తన కూతురును చూడాలని కలలు కనేవాడని గుర్తు చేసుకున్నారు. నేడు సైదులు మాస్టార్, తన భార్య అకస్మాత్తుగా మరణించడంతో అనాథగా మారిన ఆ అభాగ్యురాలిని ఆజాద్ విద్యాసంస్థలు అక్కున చేర్చుకున్నాయని అన్నారు. మామిళ్లగూడెం బ్రాంచ్ నుంచి కూడా ఆర్థికసాయం పెద్దమొత్తంలో బాలిక అమ్మమ్మ సమక్షంలో అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బాలిక ఇంటర్మీడియట్ చదువుతుందని, భవిష్యత్తులో కూడా ఆమె విద్యావసరాలకు తమవంతుగా సాయం అందించడానికి ముందు ఉంటామని, సైదులు మాస్టార్ కలలు నిజం చేసేందుకు తమవంతుప్రయత్నం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ విద్యాసంస్థల ఎండీ జానీ మాస్టార్, అకాడమిక్ డీన్ అజహరుద్దీన్, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# నామినేషన్ లు రిజక్ట్ కాకుండా చూసుకోవాలి

## మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడి

నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ లు తిరస్కరణకు గురి కాకుండా పోటీ చేయాలనుకున్న అభ్యర్థులకు సవి వివరంగా వివరించాలని నేలకొండపల్లి మండల తహశీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ




సందర్భంగా ఓరుగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నామినేషన్ ల నుంచి కౌంటింగ్ వరకు ఆర్.వో లు అప్రమతంగా ఉండాలని ఆయన చెప్పారు. హెల్ప్ డెస్క్ ద్వారా అన్ని వివరాలును తెలియజేయాలని ఆయన చెప్పారు. నామినేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని, వారికి చైతన్యం కల్పించాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని ఆయన అన్నారు. ఈ నెల 30 న గ్రామ పంచాయతీ బోర్డుల వన్డోటిఫికేషన్ ను అంటించాలని ఆయన చెప్పారు. మూడు రోజుల పాటు నామినేషన్ లను స్వీకరించాలని చెప్పారు. స్క్రూట్నీ, విత్ డ్రా, అభ్యర్థులకు గుర్తుల ప్రక్రియలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎన్నికలలో ఆర్.వో.లు, ఏ.ఆర్.వో లు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ట్రైనర్ పెద్ది జగన్నాథం వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏడీగా పదోన్నతి పై వెళ్తున్న కే.రామారావుకు ఘనంగా సన్మానం

నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కే.రామారావు ఇల్లందు ఏడీ గా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నేలకొండపల్లి నందు కే.రామారావును పలువురు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విద్యుత్ శాఖ తరపున ఏఈగాకే.రామారావు వినియోగదారులకు మంచి సేవలు అందించి ఉత్తమ అధికారిగా పేరుపొందారని వారు కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యాక్షుడు తోళ్ల సురేష్, పట్టణ అధ్యక్షుడు గుండెపొంగు శ్రీకాంత్, మద్దెల కాళహస్తి. జర్నలిస్టు సంఘం నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు, పెంటమళ్ల కోటయ్య, గంజికుంట్ల వెంకన్న, అత్తులూరి హనుమంతరావు, మల్లేబోయిన ఉపేందర్, వడ్లమూడి వెంకటేశ్వర్లు. తేజావత్ గిరి, బీ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వామ్మో.. వారాలోళ్లు...!

**వడ్డీ మాఫియా గుప్పిట్లో గరీబోళ్ళు ..**

**అవసరానికి ఆదుకుంటారు, ఆ తర్వాత పీడిస్తారు..**

**అప్పుల ఊబిలో కూరుకుపోతున్న పేద కుటుంబాలు**

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 26:

దేశం అభివృద్ధి చెందుతున్నట్లు చెప్పుకుంటున్నా... ఎక్కడ చూసినా పేదరికమే కనిపిస్తుంది.. మారుమూల పల్లెలు, తండాల్లో, గూడేల్లో నిరుపేద కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో కడు పేదరికాన్ని అనుభవిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి. చేతి వృత్తులతో పాటు, వ్యవసాయ కూలీలుగా ఎన్నో పేద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఇప్పటికీ జీవన పోరాటాన్ని చేస్తూనే ఉన్నాయి. ఇప్పటికీ కూలీ పనికి పోతేనే ఆకలి తీరే పరిస్థితి చాలా కుటుంబాలకు ఉంది. కుటుంబంలో ఏ కొద్దిపాటి కష్టం వచ్చినా చేతిలో చిల్లి గవ్వ ఉండదు. చిన్నపాటి కడుపునొప్పి, కాలు నొప్పి వచ్చినా పెద్ద ఆసుపత్రికి వెళ్లాలంటే పైసలు కోసం అప్పులు చేయాల్సిందే. చిన్నపాటి ఆర్థిక అవసరం ఏర్పడినా సాయం కోసం ఎదురు చూడాల్సి వస్తుంది. ఇటువంటి గరీబోళ్ల అవసరాలను కొందరు లక్ష్యంగా పెట్టుకుంటు న్నారు. పైకి వారి అవసరాన్ని తీర్చి ఆదుకున్నట్లు కనిపిస్తూనే ఆ తర్వాత వారిని జలగల్లా పీడిస్తున్నారు. వడ్డీ వ్యాపారం ముసుగులో మాఫియాగా ఏర్పడి పేదలపై దందా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి



చెందిన జంగారెడ్డిగూడెం, అమలాపురం, భీమవరం వంటి దూర ప్రాంతాల నుంచి వచ్చి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం పట్టణాల్లో కొందరు మకాం వేశారు. వీరంతా వడ్డీ వ్యాపారమే లక్ష్యంగా కొన్నేళ్లుగా దర్జాగా వారి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితి మీరుతున్నాయి. పేదల అవకాశాలను ఆసరా చేసుకుని ఫైనాన్స్ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారు. పేదలు నివసించే కాలనీల్లో వీరు అధిక వ్యాపారం చేస్తున్నారు. ఎక్కువగా కూలీలు, చిరు వ్యాపారం చేసుకునే వారు తమ అవసరాల కోసం డబ్బులు అప్పుగా తీసుకుంటారు. తీసుకున్న డబ్బులను పేదలు ప్రతి వారం వడ్డీ వ్యాపారులకు చెల్లించాలి. ఎలాంటి అనుమతులు లేకుండానే వడ్డీ వ్యాపారులు దందా కొనసాగిస్తున్నారు. ఐదుగు రిని గ్రూపుగా చేయడంతోపాటు వ్యక్తిగతంగా కూడా అప్పు ఇస్తారు. గ్రామాల్లో తమ ఏజెంట్ల ద్వారా డబ్బులు అవసరమైన వారిని ముందుగా గుర్తిస్తారు. వారికి తక్కువ వడ్డీతో అప్పు ఇస్తామని.. వారం, వారం చెల్లించే వెసులుబాటు ఉంటుందని మాయమాటలు చెప్పి అప్పుల వలలో ఇరికిస్తున్నారు. వారం, వారం చెల్లింపుల పేరిట అసలు, వడ్డీ గుంజుతారు. పేదలు తమ అవసరాల కోసం రూ10 వేల అప్పు తీసుకుంటే ఇన్సూరెన్స్, కమిషన్ పేరుతో ముందుగానే రూ 400 వరకు నొక్కేస్తారు. ఇది పోను రూ 9,600 మాత్రమే చేతికి ఇస్తారు. కానీ వీరు ప్రతి నెలా రూ 1000లు చొప్పున 12 వారాలు తిరిగి చెల్లించాలి. ఇలా 12 వారాలకు గాను రూ12,000 చెల్లించాలి. ప్రధానంగా భవన నిర్మాణ పనులు, ఇతర కూలీ పనులు చేసే వారికి వారం, వారం డబ్బులు వస్తాయి. ఇలా వచ్చిన డబ్బులను వారు బాకీ తీసుకున్న వ్యాపారులకు చెల్లిస్తారు.

అప్పు తీసుకున్న పేదలు ప్రతి వారం వడ్డీతోపాటు అసలు తప్పనిసరి చెల్లించాలి. వసూళ్ల కోసం జనం నిద్ర లేవక ముందే ఇళ్ళ ముందు వ్యాపారులు ప్రత్యక్షమవుతారు. అయితే కొంతమంది పేదలు అనుకోకుండా వచ్చిన మరికొన్ని సమస్యలతో సక్రమంగా వాయిదాలు కట్టలేక ఇబ్బంది పడుతుంటారు. ఇటువంటి వారిని వడ్డీ వ్యాపారులు ఇబ్బందులు పెడుతున్నారు. ఇళ్ళ ముందు పెద్ద పెద్దగా అరుస్తూ అప్పు చెల్లించాలంటూ మానసిక వేదనకు గురిచేస్తున్నారు. అయితే ఇటువంటి వడ్డీ వ్యాపారులు ఎక్కువమంది కావడంతో ముఠాగా ఏర్పడ్డారు. వ్యాపారాన్ని పెంచుకునేందుకు పోటీ పడుతున్నారు. దీంతో వారంలో అన్ని రోజులు పల్లెల్లో వడ్డీ వ్యాపారుల వసూళ్ల పర్వం "నిత్య కళ్యాణం, పచ్చ తోరణంలా" విలసిల్లుతోంది. కానీ పేద కుటుంబాలు మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి విలవిల్లాడుతున్నాయి. ప్రభుత్వం దృష్టి సారించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల ఆగడాలపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఐడిఓసి సమావేశ మందిరం నుండి బుధవారం డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిప్యూటీ కలెక్టర్ మురళి, జడ్పీ సీఈవో నాగలక్ష్మి ్ర, డిపిఓ సుధీర్, అనూష, ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి**

**కొత్తగూడెం Iటౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డిఎస్పీ రెహమాన్**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:

కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ బుధవారం వన్టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను డిఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఎస్సైలు రాకేష్, విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది

**ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త



భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అడిషనల్ డీసీపీ ఏఆర్ కుమారస్వామి అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు బుధవారం ఖమ్మం పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించారు.రాజ్యాంగ ప్రవేశిక సామూహిక పఠనాన్ని చేపట్టారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీకి గుర్తుగా ఏటా నవంబరు 26న 'జాతీయ రాజ్యాంగ దినోత్సవంఖిగా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులతో కలిసి మిరప తోటలను పరిశీలించిన ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు..

**తిరుమలాయపాలెం, నవంబర్ 26(ప్రభాత వార్త)**

గ్రామంలో వేరు కుళ్ళు తెగుళ్ల వల్ల, మిరపతో పాటు వివిధ పంటలు ఆశించిన దిగుబడి రాకపోవడంతో గురువారం శాస్త్రవేత్తలు, డాక్టర్లు,ఉద్యాన అధికారులు పరిశోధకులు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో పర్యటించి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అక్టోబర్ వరకు ఉన్న వర్షాల వల్ల వేరు కుళ్ళు తెగులు ఎక్కువగా స్ప్రెడ్ అయిందని, ఇప్పుడిప్పుడే నల్ల తామర పురుగు యొక్క ఉధృతి ప్రారంభం అవుతుంది కాబట్టి ఈ రెండు రకాల రోగాలకు సంబంధించి నివారణ చర్యలు కింద తెలిపిన విధంగా చేపట్టాలన్నారు. వేరు కుళ్ళు తెగులు నివారణ కు మొక్క మొదలలో.. 1.టెబుకోనాజోల్ లీటరు నీటికి 1మి.లీ పొటాషియం ఫాస్ఫోనేట్ !!లీటరు నీటికి 3మి.లీ 2.మెటలాక్సిల్ఎం + మాంకోజెబ్!!లీటరు నీటికి 2.5 గ్రాములు



3.ఫ్లూపైరామ్!!లీటరు నీటికి1.5 మి.లీ 4.హెక్సాకోనాజోల్!!లీటరు నీటికి2 మి.లీ కాపర్ ఆక్సీక్లోరైడ్!!లీటరు నీటికి 3గ్రాములు పైన తెలిపిన రసాయనాలు మాత్రమే మొక్క మొదలలో వారం వ్యవధిలో మార్చిమార్చి వేరు కుళ్ళు తెగులు ఆశించిన మొక్కకు దాని చుట్టుపక్కల నాలుగు ఐదు వరసలు కవర్ చేసుకుంటా పోసుకోవాలన్నారు.

నల్ల తామర పురుగులు నివారణకు: 1.ఎకరాకు పది నుంచి 15 నీలిరంగు జిగురు హట్టాలు అమర్చుకోవాలి.2.తర్వాత కానుగ నూనె, 5 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.3.స్పినోసాడ్ 45 శీది !! లీటరు నీటికి 0.3 మి.లీ లేదా స్పినెటోరామ్ 11.7 శీది !! లీటరు నీటికి 1 మి.లీ 4.బ్రోఫ్లానిలైడ్ 30 శీది !! లీటరు నీటికి 0.16 మి.లీ లేదా ఫ్లుక్సా మెటమైడ్ 10 నిది !! లీటరు నీటికి 0.8 మి.లీ 5. టోల్ఫెన్‌పైరాడ్ 15 నిది !! లీటరు నీటికి 2 మి.లీ లేదా ఫిప్రోనిల్ 5 శీది !! లీటరు నీటికి 2 మి.లీ 6. సయాన్ట్రానిలిప్రోల్ 10.26!! వీది !! లీటరు నీటికి 1.25 మి.లీ లేదా స్పైరోటెట్రామాట్ 15.31 వీది !! లీటరు నీటికి 0.8 మి.లీ లేదా ఏసిఫేట్ 95 శీఐ !! లీటరు నీటికి 1.6 గ్రాములు నల్ల తామర పురుగులు నివారణకు పైన సూచించిన మందులను మాత్రమే మార్చి మార్చి వారం పిచికారి చేసుకుంటే నల్ల తామర పురుగులను నివారించుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్, ఉద్యాన పరిశోధన స్థానం మల్యాల, డాక్టర్ భాగ్యశాలి, కూరగాయల పరిశోధన స్థానం, హైదరాబాద్ వారు, జిల్లా ఉద్యాన అధికారి ఎంవి మధుసూదన్ అలాగే పట్టు పరిశ్రమ అధికారి (డిడి) ముత్యాలు మరియు మధిర, పాలేరు ఉద్యాన అధికారులు విష్ణు, అపర్ణల తో కలిసి మండలంలోని అధికారులు పరిశీలించి పలు సూచనలు తెలిపారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మంత్రి, ఎంపీ

**కూసుమంచి, నవంబర్ 26 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల కేంద్రానికి చెందిన వెలుగు రిపోర్టర్ అంతోటి రాము సరిత దంపతుల ప్రథమ కుమార్తె మేఘన జాయ్స్ ప్రధాన కార్యక్రమం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస0రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించి, వధువుకు పట్టు వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ హఫీజుద్దీన్, రమేష్ రెడ్డి, భానోత్ శ్రీను, అంతోటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## మార్కపుడి శ్రీను కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పింజర మడుగు యూత్

**కామేపల్లి,నవంబర్ 26 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామానికి చెందిన మార్కపుడి శ్రీను అనారో గ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఇటీవల మృతి



చెందాడు.శ్రీను చిత్రపటా నికి గ్రామ యూత్ పూలమాల వేసి నివా ళులర్పించారు.శ్రీను మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీను జ్ఞాపకార్థ కూడిక నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు తమ వంతు గా రూ.5000 బుధవారం ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవా సులు,గ్రామస్తులు,యువజనులు,తదిత రులు పాల్గొన్నా రు.

## 30 గంటల నిరాహార దీక్షకు తరలిరావాలి పి ఆర్ టి ఓ నే

**కారేపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త**

పిఆర్టియు జిల్లా శాఖ ఆదేశానుసారం బుధవారం ఖమ్మంలో అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించి 30 గంటల నిరాహార దీక్షకు ఉద్యోగుల తరలిరావాలని పిఆర్టియు మండల బాధ్యులు బాలినేని వెంకట్ రెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులు ఆంగోత్ శంకర్ వాంకుడోత్ మంగీలాల్ అన్నారు.



కేంద్రమైన కారేపల్లి లో బుధవారం వారు మాట్లాడుతూఉద్యోగ విరమణ చెంది సంవత్సరాలు గడుస్తున్నా వారికి చెల్లించాల్సి న బకాయిలు ఒక్క రూపాయి ప్రభుత్వం విడుదల చేయ లేదన్నారు. ఎంతోమంది వేదనతో ప్రతి చెందారని పిఆర్సి కాల పరిమితి దాటిన ఇంతవరకు పట్టించుకోలేదని రావలసిన డిఏలు ప్రకటించలేదన్నారు. వెంటనే పై సమస్యల సాధనకై 30 గంటల నిరాహార దీక్ష చేయడానికి పూనుకున్నందున సంఘ సభ్యులు రిటైర్ అయిన వారు దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రైల్వే ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**కారేపల్లి నవంబర్ 26 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా రైల్వే ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో నేతలు మాట్లాడుతూ



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజుల పాటు తన అపారమైన మేధస్సు, నిబద్ధత, శ్రమతో రచించిన భారత రాజ్యాంగం ను 1949 నవంబర్ 26న భారత ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటామన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ప్రతిభను, త్యాగాన్ని, మహాశయుల సేవలను స్మరించుకుంటూ వారి ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాపాడుకోవడంసమానత్వం స్వేచ్ఛసోదరభావం అనే విలువలను పాటించడం మన ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు జీ రమేష్ ఎస్ రమంత్ స్టీవన్ మాస్టర్ ప్రసాద్ మంగీలాల్ రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉన్నందున నిబంధనలు పాటించాలి

**కారేపల్లి నవంబర్26 ప్రభాతవార్త**

తెలంగాణలోని గ్రామపంచాయతీలకు ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని భాగ్యనగర్ తండా పంచాయితీ కార్యదర్శి జి అనిల్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీలో బుధవారం వివిధ



రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు పోస్టర్స్ తొలగించి, పార్టీ దిమ్మెలు కనపడకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూఎన్నికల నియమావళి పాటించి, గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని సూచించారు.ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు ఎన్నికల సంఘం, ఎన్నికల తేదీలను ప్రకటించిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మోడల్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు. పంచాయతీలో లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదని ఊరేగింపులు, బహిరంగ సభలు జరపకూడదు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సూరమాంబ కంఠ మహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**తల్లాడ, నవంబర్ 26, ప్రభాతవార్త**

తల్లాడలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ సూరమాంబ కంఠ మహేశ్వర



స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గౌడ కులస్థుల ఆధ్వర్యంలో ముందుగా శంఖుని ఊరేగింపుగా పురవీధుల్లో ప్రదర్శన చేశారు. గౌడ కులస్థులు సూరమాంబ కంఠ మహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి, శంకుస్థాపన అనంతరం శంఖుని పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రముఖులు పెరిక నాగేశ్వరరావు, నీలాద్రి ఆలయ కమిటి డైరెక్టర్ బొడ్డు రామలక్ష్ముడు, గుండ్ల వెంకటేశ్వర్లు, మొక్క బసవయ్య, గుండ్ల నాగయ్య, కిరణ్ పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం

**తల్లాడ, నవంబర్ 26, ప్రభాతవార్త**

తల్లాడలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా బుధవారం నవగ్రహాలు, 27 నక్షత్రాలు ఆదిశంకరాచార్య స్వామి వారల యంత్ర విగ్రహా ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరిగింది. సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా దేవాలయంలో 16 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి వారికి మహాకుంభాభిషేకం జరిగింది. ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరు తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 26, ప్రభాతవార్త:

సర్వజ్ఞ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ... రాజ్యాంగ విలువలు, నియమాలు, హక్కులు బాధ్యతలపై పౌరులలో, ముఖ్యంగా విద్యార్థులలో అవగాహన కలిగి ఉండాలని, భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. అయితే, ఇది 1950 జనవరి 26 నుండి అధికారికంగా అమలులోకి వచ్చింది. అందుకే నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని వివరించారు. రాజ్యాంగ పితామహుడు డా. బీ. ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ



అవిశ్రాంతంగా కృషి చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం మనకు కల్పించిన ప్రాథమిక హక్కులను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, పౌరులుగా మన ప్రాథమిక విధులను పాటించడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ రాజగోపాల్ హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం విశిష్టమైనదని ఇది దేశానికి అత్యున్నత చట్టం అని ప్రజలకు ఏ హక్కులు ఉన్నాయో బాధ్యతలు ఉన్నాయో ప్రభుత్వ అధికారాలు పాలన గురించి భారత రాజ్యాంగం 26 నవంబర్ 1949 నా స్వీకరించబడిందని 26 జనవరి 1950 నా అమల్లోకి వచ్చిందని అన్నారు భారత రాజ్యాంగం సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య లక్షణాలు గలదని ముఖ్యంగా రాజ్యాంగం ప్రజల హక్కులను రక్షి స్తుందని ప్రభుత్వ అధికారాలను పరిమితం చేస్తూ దేశంలో చట్టం సమానత్వం న్యాయం ను నిర్ధారిస్తుంది అన్ని మతాలు భాషలు జాతులు సమానంగా జీవించేందుకు మార్గం చూపు తుంది ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధులై ఉండాలని హక్కులేగాక బాధ్యతలను గుర్తు ఎరగాలన్నారు ఈ సందర్భంగా రాజ్యాంగం లోని ఆర్థిక రాజ్యాంగంలోని ఆర్టికల్స్ వాటి ప్రాముఖ్యతను వివరించారు ముఖ్యంగా ప్రాథమిక హక్కులు ప్రాథమిక



విధులు గూర్చి వివరించారు ముఖ్యంగా హైకోర్టు సుప్రీంకోర్టు రాజ్యాంగం కల్పించిన పౌరులకు భారత రాజ్యాంగం ప్రసాదించిన పరిరక్షి స్తాయన్నారు ఈ సందర్భంగా రాజ్యాంగంలోని పీఠికను అందరిచే చదివించారుఅదనపు జిల్లా న్యాయమూర్తులు వెంపటి అపర్ణ ఎం అర్చనా కుమారి మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విశిష్టతను గుర్తించాలి రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకమైనది అన్నారు బార్ కౌన్సిల్ మెంబర్ ఓన్లీ సత్యనారాయణ బార్ అధ్యక్షుడు కొండపు వెంకటేశ్వరరావు ఈ దినోత్సవం పండుగలా జరుపుకోవాలని రాజ్యాంగం ఒక ప్రత్యేక గ్రంథం అని అందరికీ న్యాయం అందేలా న్యాయవాదులు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు ఎం కల్పన మురళీమోహన్ దీప రజని బిందు ప్రియా మాధవి నాగలక్ష్మి బార్ బాధ్యులు విజయశాంత గద్దల దిలీప్ ఇంద్ర నరసింహారావు తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు

## బార్ కౌన్సిల్‌కి మోగిన ఎన్నికల నగారా

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ కు ఎన్నికలు నిర్వహించడానికి నేడు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది .ఈ మేరకు తెలంగాణ బార్ కౌన్సిల్ కార్యదర్శి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికలు జనవరి 30న జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 10న జరగనుంది. డిసెంబర్ 1న ప్రాథమిక ఓటర్ లిస్ట్ ప్రకటన, డిసెంబర్ 10న తుది ఓటర్ జాబితా, డిసెంబర్ 24 ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్, డిసెంబర్ 29న నామినేషన్ల స్వీకరణ, జనవరి 9 నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీగా, నామినేషన్ల స్క్రూట్నీ జనవరి 13 నుండి జనవరి 16 వరకు నామినేషన్ల ఉపసంహరణ, జనవరి 17న తుది అభ్యర్థుల ప్రకటన తరువాత 2026జనవరి 30న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 10న ఓట్ల లెక్కింపు జరగనున్నది. ఖమ్మం బార్ అసోసియేషన్ నుంచి రాష్ట్ర బార్ కౌన్సిల్కు ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుతూన్నారు. మందడపు శ్రీనివాసరావు, తాళ్లూరి దిలీప్ చౌదరి, మర్రి ప్రకాష్ లు బార్ కౌన్సిల్కు పోటీ పడుతూ ఇప్పటికే వివిధ భార్ అసోసియేషన్ లు తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్‌కు న్యాయ శ్రీ అవార్డు

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:

నేషనల్ లా డే పురస్కరించుకొని మెగాసిటీ నవకళా వేదిక మరియు త్రిబుల్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కోర్టులో గత నాలుగున్నర సంవత్సరాలుగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సేవలందిస్తున్న శంకర్ కు న్యాయ






శ్రీ అవార్డును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ మీరా మోహినుద్దీన్ చేతుల మీదుగా న్యాయ శ్రీ అవార్డు బహుకరించగా, దైవజ్ఞ శర్మ చేతులు మీదుగా సన్మానించారు.

## కార్ పార్కింగ్ షెడ్ నిర్మాణం చేపట్టాలి

**- మణుగూరు ఏరియా టిబిజికె ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

మణుగూరు, ప్రభుతవార్త, నవంబర్ 26:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎస్అండ్ డీ డిపార్ట్ మెంట్ కార్మికులకు కార్ పార్కింగ్ షెడ్ నిర్మాణం చేపట్టాలని ఏరియా టిబిజికె ఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన బుధవారం విలేకరుల తో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో పీకే ఓపెన్ కాస్ట్ 2 యస్అండ్ డి డిపార్ట్ మెంట్ నందు పని చేసే కార్మికులకు కార్ పార్కింగ్ స్థలాన్ని కేటాయింపు చేసి షెడ్ నిర్మాణం చేపట్టాలన్నారు. కార్ పార్కింగ్ లేకపోవడం వల్ల కార్మికులకు చెందిన వాహనాలు దుర్గా కంపెనీ కి వెళ్ళే రహదారి వెంబడి పార్కింగ్ చేసి విధులకు హాజరు అవుతున్నారని నిరంతరం వందలాది భారీ వాహనాలు తిరుగుతున్న రహదారి పక్కనే కార్మికులకు చెందిన కార్లు నిలపడం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని, దానివల్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డు పక్కనే ఖాళీ స్థలం లో కార్లు పార్కింగ్ షెడ్ నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

## ఘనంగా సుబ్రమణ్య షష్ఠి..

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:** స్థానిక రైటర్ బస్తీలు లో ఉన్న సుబ్రమణ్యస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యం స్వామి పుట్టినరోజు సందర్భంగా సుబ్రమణ్య స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి కి పంచామృత అభిషేకాలు పల్లారసాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పగడాల రమేష్ నాయుడు అనురాధ, హరిహర సుబ్రమణ్యం, అఖిల దంపతులు, శ్రీనివాసన్ శోభ దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు**

ఖమ్మం వైద్య విభాగం నవంబర్ 26(ప్రభాతవార్త):



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని విషయాలు తెలుసుకొని ప్రతి ఒక్కరూ అనుసరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధిఖారి డాక్టర్ డి. రామారావు అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సంవిధాన దినోత్సవంను జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు ముఖ్య అతిథిగా హాజరైయారు. కార్యాలయ సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగపు ప్రవేశిక ను ఘనంగా చదివించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ... ఈ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విపులంగా వివరిస్తూ.. రాజ్యాంగం ప్రతి భారత పౌరుడికి లభించే హక్కులు, బాధ్యతలు, కర్తవ్యాలను స్పష్టంగా నిర్ధారించిన అత్యున్నత గ్రంథం అని పేర్కొన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలు భారత ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి విధానం, ప్రతి కార్యాచరణ రాజ్యాంగ బలపరిచిన సూత్రాలను పాటించాలి ఇందులో ఆరోగ్య శాఖకు ప్రత్యేక బాధ్యత ఉందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు హక్కు మాత్రమే కాదు పౌరుడిగా నైతికత, బాధ్యత, సామాజిక చైతన్యం కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. రాజ్యాంగ దినోత్సవం ద్వారా యువతకు, ఉద్యోగులకు, ప్రజలకు రాజ్యాంగ ఆత్మను చేరవేయడం, ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమన్నారు. సిబ్బంది తమ రోజువారీ పనిలో ప్రజాసేవను రాజ్యాంగబద్ధమైన కర్తవ్యంగా భావించి, పారదర్శకత, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భాన్ని స్మరించుకుంటూ, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, డాక్టర్ మోతయ్య, డీఎంవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## కలెక్టర్ మెమోరాండం ఇచ్చిన జేఏసీ సంఘాలు

రుద్రంపూర్, నవంబర్ 26 ప్రభాతవార్త:



29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయడానికి ఈనెల 21వ తారీఖున కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని నిరసిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని పూర్వము 29 చట్టాలను కొనసాగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఏవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. మెమోరండం ఇచ్చిన వారిలో ఎఐటీయుసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు టిబిజికెఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, కూసాన వీరభద్రం ఏఐటీయూసీ నాయకులు వంగ వెంకట్, వీరస్వామి, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, పీతాంబరం , సిఐటియు రాజారావు, ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ బలరాం నాయక్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26:

మణుగూరు మున్సిపాలిటీలోని అన్నారం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల సూర్యం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సర్వేశ్వరరావు, కురం రవి, బానోత్ లక్ష్మణ్, నాగయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ..

కొత్తగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లోని ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధ్యక్షత వహించిన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య బలోపేతానికి రాజ్యాంగం కలిగిన ప్రాధాన్యతను వివరించారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవిస్తూ ప్రజాసేవలో నిజాయితీ, కర్తవ్యనిబద్ధత అవసరమని అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను అధికారులు చదివి వినిపించారు.

**- భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ**

భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకొని, పౌరులందరికీ సామాజిక,



ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించాలని; ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వేచ్ఛను అందించాలని; అవకాశాలలో సమానత్వాన్ని చేర్చాలని; వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను కాపాడుతూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని సంకల్పిస్తున్నాము. 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ ఆమోదించిన ఈ రాజ్యాంగాన్ని మేము స్వీకరించి, అమలు చేయడానికి మాకు మేమే కట్టుబడి ఉంటామని ప్రమాణం చేస్తున్నాము." అని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, కలెక్టరేట్ ఏఓ అనంత రామకృష్ణ, ఉపాధి కల్పన అధికారి కే. శ్రీరామ్, భూగర్భ జల శాఖ అధికారి రమేష్, ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ప్రతి విద్యార్థి వరకు చేరాలి...

**- కూనమనేని సాంబశివరావు, శాసన సభ్యులు కొత్తగూడెం**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 26 ప్రభాతవార్త:




53వ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో ప్రదర్శిస్తున్న ఈ ఎక్స్పరిమెంట్స్ అన్ని ప్రతి విద్యార్థి వరకు చేరిన నాడు ఈ ప్రదర్శన సఫలీకృతం ఐనట్టు , అందుకు ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. మన జిల్లాలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసుకున్నందుకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖాదికారికి, ఇతర బాధ్యులకు అభినందనలు తెలిపారు. ఈ నెల 25, 26, 27 తేదీలలో జరుగుతున్న జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ లు విద్యార్థులలో వైజ్ఞానిక పరిజ్ఞానం, తాత్విక ఆలోచనలు, సృజనాత్మక పెంపొందించుతా యని అన్నారు. నేటి ఈ సైన్స్ ఫెయిర్ లే రేపటి మానవ జీవనానికి అధునాతన సౌకర్యాలకు మార్గాలు అని పేర్కొన్నారు. నేడు ప్రపంచ ఉపయోగిస్తున్న టెక్నాలజీ విద్యార్థుల ప్రయోగాలద్వారా అభివృద్ధి సాధించినది అని తెలిపారు. సాంబశివరావు సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించి విద్యార్థుల ప్రయోగాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంకా కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి , ప్రభత్వ పరీక్షల విభాగం జిల్లా కార్యదర్శి మాధవరావు , జిల్లా విద్యా శాఖ కో ఆర్డినేటర్లు సతీష్ , సైదులు , నాగరాజశేఖర్ , జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి నీరజ. చుంచుపల్లి , జూలూర్పాడ్ , లక్ష్మీ ్మదేవిపల్లి, చంద్రుగొండ మండల విద్యా శాఖాధికార్యులు బాలాజీ , ఝుంకీలాల్ , కృష్ణయ్య , సత్యనారాయణ మరియు వివిధ పాఠశాలల హెడ్ మాస్టర్లు సంజీవ రావు , ద్రౌపది, వాణి , లక్ష్మి ్మ , వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు మీడియా ఇంచార్జ్ రాములు, దస్తగిరి , జహంగీర్ షరీఫ్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

**- విద్యార్థుల ప్రయోగాలు అద్భుతం : డాక్టర్ తెల్లం వెంకట రావు , భద్రాచలం శాసన సభ్యులు.**

53వ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో ప్రదర్శిస్తున్న ప్రయోగాలను భద్రాచలం శాసన సభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు పరిశీలించి మాట్లాడుతూ... విద్యార్థులు అందరూ మంచి ప్రయోగాలు చేసి ప్రదర్శించు తున్నారని అన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ పాటవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. నిర్వాహకులను అభినందించారు.



## వివాహ వేడుకకు హాజరైన ఎంపీ రఘురామిరెడ్డి, మంత్రి పొంగులేటి సతీమణి మాధురి

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 26:

మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దుద్దుకూరు నరసింహారావు కూతురు వివాహ వేడుక స్థానిక ఫంక్షన్ హాల్లో బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బానోతు విజయాబాయి, బొర్రా రాజశేఖర్,



వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, చింతలతండా మాజీ సర్పంచ్ భూక్య రాములు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, సాయిల కృష్ణయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, కొండెం జోగారావు, చింతా జగన్నాథం, వేల్పుల నరసింహారావు, ధారావత్ రాంబాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**- మణుగూరులో 8 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26:

మణుగూరు మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల 2025 నిర్వహణకు 8 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మణుగూరు ఎంపీపీ పి. వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 14 పంచాయతీల గాను ఎనిమిది నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గురువారం నుండి నామినేషన్లను స్వీక రించనున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం పగిడేరు కేంద్రంలో బుగ్గ గ్రామ పంచాయతీ, పగిడేరు గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించి సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించబడునని, గ్రామపంచాయత్ సాంబాయి గూడెం గ్రామపంచాయతీ కార్యాలయ కేంద్రంలో దమ్మక్కపేట గ్రామ పంచాయతీ, సాంబాయి గూడెం గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించిన సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించబడును. గ్రామపంచాయతీ రామానుజవరం కేంద్రంలో తిర్లపురం గ్రామ పంచాయతీ, రామానుజ వరం గ్రామ పంచాయతీ వార్డులకు సంబందించిన సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు, గ్రామపంచాయతీ లంకమల్లారం కేంద్రంలో కట్టుమల్లారం గ్రామ పంచాయతీ, లంకమల్లారం గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించిన సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ తోగ్గుడెం కేంద్రంలో గుట్ట మల్లారం గ్రామ పంచాయతీ, తోగ్గుడెం గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించిన సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అదే విదంగా గ్రామపంచాయతీ ఇప్పలసింగారం కేంద్రంలో ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీ, ఇప్పలసింగారం గ్రామ పంచాయతీ వార్డులకు సంబంధించిన సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించబడునని, గ్రామ పంచాయతీ కార్యాలయం కూనవరం కేంద్రంలో కూనవరం గ్రామపంచాయితీ వార్డులకు సంబంధించిన సర్పంచ్, వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించబడునని, గ్రామ పంచాయతీ కార్యాలయం సమితిసింగారం కేంద్రంలో సమితిసింగారం గ్రామపంచాయితీ వార్డులకు సంబంధించిన సర్పంచ్ వార్డు నెంబర్ల ఎంపికకు నామినేషన్లు స్వీకరించబడుతయాని ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27.నుండి 29 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈ నెల 30 వ తేదీ సాయంత్రం 5.00 గం వరకు నామినేషన్ల పరిశీలన, అదే రోజు వెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా సాయంత్రం 5 గం. తర్వాత అప్పీల్ కు చివరి తేదీ 01. 12.2025 సాయంత్రం 5.00 గం ల వరకు. అప్పీల్ పరిష్కరణకు చివరి తేదీ 02.12.2025 సాయంత్రం 5.00 గం. లోపు, అభ్యర్థిత్వం ఉపసంహరణకు చివరి తేదీ.03.12.2025 మధ్యాహ్నం 3.00 గం. లోపు, పోటీచేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయు తేదీ.03.12.2025 మధ్యాహ్నం 3.00గంటల త ర్వాత ప్రకటించనున్నట్లు ఎంపీపీ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడుల మహోత్సవం

**- స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోస చేస్తూ భక్తి పరవశం అయినా భక్తులు**

చంద్రుగొం ప్రభాతవార్త:



అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం చంద్రుగొండ, గుర్రంగూడెం, గ్రామలలో ఘనంగా నిర్వహించారు. శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానానికి వెళ్ళుటకు దీక్షలు చేపట్టిన అయ్యప్ప మాలదారులు బుధవారం స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం, నందు అత్యంత వైభవంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజులపాటు కఠిన దీక్షలు చేసి, ప్రతి రోజు పూజ నిర్వహించిన అయ్యప్పలు ఉదయమే చంద్రుగొండ వేణుగోపాల స్వామి ఆలయం, గుర్రాయిగూడెం ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకున్న అయ్యప్ప మాలధారులు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష చేస్తూ భక్తి పరవశం నడుమ వైభవముగా ఇరుముడి కార్యక్రమాన్ని కొనసాగించారు. గురు స్వాములు జక్కంపూడి శ్రీను, శివ, ఆధ్వర్యంలో అయ్యప్ప మాలదారులకు ఇరుముడులు కట్టారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు,మిత్రులతో ఆలయాల ప్రాంగణం కోలాహలంగా మారింది. దేవాలయ వద్ద నుండి బయలుదేరిన అయ్యప్పలను భక్తులు, బంధువులు కలసి గ్రామ చివరి వరకు భారీ ఎత్తున ఊరేగింపు తీసుకొని వెళ్లారు.

## రాజ్యాంగ రూపకర్తకు ఐటీడీఏ అధికారుల ఘన నివాళి

భద్రాచలం ప్రభాతవార్త :



స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం, సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం అందించే ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగ భారత రాజ్యాంగం రూపొందించబడిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున బుధవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో 75వ భారత రాజ్యాంగం ఆమోదించబడిన రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడానికి డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసేటప్పుడు చాలా కష్టపడ్డారని, భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు సంవత్సరాలు, రెండు నెలల 18 రోజులు అవిశ్రాంతంగా కృషిచేసి ఈ రాజ్యాంగం రూపొందించారని అన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం యొక్క తుది ముసాయిదాను రాజ్యాంగ సభ సభ్యులకు



అందజేశారని, 1949 నవంబర్ 21న ఈ రాజ్యాంగం ఆమోదించ బడిందని, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని ఆయన అన్నారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం మనకు గౌరవం ఇచ్చిందని, ఈ రాజ్యాంగం వల్లనే మన దేశం గౌరవించబడుతుందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ని అనుసరించి జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, ప్రాథమిక హక్కు అందజేస్తుందని అన్నారు. కాబట్టి మనం ఈరోజు ఆత్మగౌరవం మరియు గౌరవంతో జీవిస్తున్నామని, డాక్టర్ భీమావు రాంజీ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం మనమందరం మననం చేసుకొని ఐటిడిఏ కార్యాలయంలో పనిచేస్తున్న మనం మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి గిరిజనులకు వారికి చెందవలసిన సంక్షేమ పథకాలు అందజేసి వారి జీవనోపాధికి చేయూత అందించి వారి మన్ననలు పొందినప్పుడే మన ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ అంబేద్కర్ చిత్రపటాలను యూనిట్ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏవో సున్నం రాంబాబు, డి ఎం జి సి సి సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ నారాయణ, హెచ్ ఎన్ టి సి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ ఐటీడీఏ కార్యాలయం వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

పట్టణానికి చెందిన కే. మేఘన ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించి ప్రస్తుతం హైదరాబాదులో డిగ్రీ చదువుతోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రూ.10 వేలు చెల్లించలేక ఆమె ఇంటర్‌కి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో డిగ్రీ మొదటి ఏడాది పరీక్షలు బుధవారం ప్రారంభమైనప్పుడు పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన ఇంటర్ మెమో, టి.సి., స్టడీ సర్టిఫికెట్లు లేని కారణంగా ఆమె పరీక్షలు మిస్సయ్యే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న కదాలి నాగరాజు సంప్రదించగా విశ్రాంత ఉపాధ్యాయుడు గోర్స నాగరాజు రూ.5 వేలు, ఆలీ మోటార్స్ అధినేత మై సర్ అలీ ఖాన్ మరో రూ.5 వేలు అందించారు. ఈ మొత్తం రూ.10 వేలను సంబంధిత ప్రైవేట్ కళాశాల యాజమాన్యానికి అందజేయగా, వారు వెంటనే మేఘనకు అవసరమైన సర్టిఫికెట్లను అందించారు.



## నవీన్ యాదవ్‌ను సన్మానించిన గాంధీపదం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను గాంధీ పదం దర్శనం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు షాలువకుర్తి సత్కరించారు అత్యంత ప్రతిష్టాత్మకంగా గెలిచిన నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్నెస్ట్, జ్ఞాన వినోదిని, అనూష, రాజేశ్వరరావు, రాము, తులసి పాల్గొన్నారు.



## చిన్నారులను ఆకట్టుకుంటున్న గిరిజన మ్యూజియం

భద్రాచలం ప్రభాతవార్త : నేటి తరం బాల బాలికలకు తాతల కాలంలో



ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు తెలుసుకునే విధంగా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ సారపాక వైస్ ప్రిన్సిపాల్ తిరుపతమ్మ అన్నారు. బుధవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామంలో నడపబడుతున్న అనిరుద్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ పాఠశాల బాల బాలికలు 200 మంది మరియు 06 మంది టీచర్లు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుణ్ణంగా తిలకించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగు మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన చిన్నారులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం చిన్నారులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి బాల బాలికలకు ఆటవిడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అలాగే బాల బాలికలు సరదాగా ఆడుకోవడానికి క్రీడా స్థలం కూడా ఏర్పాటు చేయడం చాలా బాగుందని, చిన్నారులు బోటు షికారు చేయడానికి ఏర్పాటు చేసిన కొలను కూడా చాలా అద్భుతంగా ఉందని అన్నారు. ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను తాను నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల టీచర్లు స్రవంతి, రాధిక, చైతన్య, సంధ్య, ఆయాలు చుక్కమ్మ, ఉమా శ్రీ మ్యూజియం నిర్వాహకులు మాధవి మరియు బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి నామినేషన్లు ప్రారంభం

### - ఎంపీడీవో రూరావత్ రమాదేవి



బోనకల్, ప్రభాతవార్త :

సాధారణ ఎన్నికల ప్రక్రియలో మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న బోనకల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల నుండి రిటర్నింగ్ అధికారులు నేటి ఉదయం 10:30 నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు మండల ఎంపీడీవో రురావత్ రమాదేవి తెలిపారు.